TIMES OF VARTHA (09-03-2025)madk_times of varha main (13-2).qxd 3/9/2025 8:15 AM Page 1


# టైమ్స్ ఆఫ్ వార్త

తెలుగు దినపత్రిక

ఎడిటర్ : మంఖాల దాసు

తెలంగాణ ఆదివారం, 09 - మార్చి - 2025 సంపుటి : 16 సంచిక : 211 పేజీలు 09 వెల : 6/-


## ఘనంగా జాజిరెడ్డిగూడెం పాఠశాల 91వ వార్షికోత్సవం

● వేడుకకు హాజరైన ఎంఈఓ, ఎస్ఐ, అధికారులు ● సాంస్కృతిక పదర్శనలు ఇచ్చిన విద్యార్థులందరికీ నర్సింగ లింగమ్మ జ్ఞాపకార్థం వారి కుమారులు షీల్డ్‌లు, బహుమతులు అందజేత





టైమ్స్ ఆఫ్ వార్త - జాజిరెడ్డిగూడెం

జాజిరెడ్డిగూడెం మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాల 91వ వార్షికోత్సవాన్ని కనుల పండువగా నిర్వహించారు. ఈ వేడుకలను ఎంఈఓ బి. బాలునాయక్, ఎస్ఐ సీహెచ్. బాలకృష్ణ, మండల నోడల్ అధికారి కుంభం ప్రభాకర్, ఆదర్శ పాఠశాల చైర్మెన్ కుంభం వెంకటరమణ, హెచ్ఎం ఇందిర ప్రారంభించారు. అనంతరం చిన్నారుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. నర్సింగ లింగమ్మ జ్ఞాపకార్థం వారి కుమారులు నర్సింగ నరేష్, నర్సింగ హరీష్‌లు సాంస్కృతిక పదర్శనలు ఇచ్చిన విద్యార్థులందరికీ షీల్డ్ లు, బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సీహెచ్. వెంకటేశ్వర్లు, సీహెచ్. నాగరాజు, బి. యాదగిరి, జి. మంజుల, ఆర్.నాగరాజు, బి. రమేష్, ఎస్.సుధాకర్, సుతారపు వెంకట నారాయణ, దబ్బేటి యాదగిరి, పగిళ్ల సైదులు, వెంకటేశ్వర్లు, సుగుణ, నాగరాజు, సైదులు, రమేష్, కొమిరెల్లి, పీడీఎస్‌యు రాష్ట్ర ఉపాధ్యక్షుడు పోలెబోయిన కిరణ్, నర్సింగ వెంకటేశ్వర్లు, బింగి కృష్ణ మూర్తి, యాదగిరి, గణేష్, నరేష్, శేఖర్, గ్రామస్తులు, యువకులు పాల్గొన్నారు.

## కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేస్తాం..

● 15 ఏండ్లకే సంఘాల్లో సభ్యత్వం 65 ఏండ్ల వరకు పొడిగింపు
● ఒక ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా మారుస్తాం
● నా నమ్మకం, విశ్వాసం మహిళలే
● ఇందిరా మహిళా శక్తి కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి



టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

'నా నమ్మకం, విశ్వాసం మహిళలే. వారికి అండగా ఉంటాం. వ్యాపారవేత్తలుగా తీర్చిదిద్దుతాం. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేసి ఆర్థికంగా నిలదొక్కుకునేలా చేయటమే తమ ప్రభుత్వ లక్ష్యం. ఆ నమ్మకంతోనే రాష్ట్రాన్ని ఒక ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా మారుస్తానని చెబుతున్నా' అని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి చెప్పారు. ఐకేపీ కేంద్రాల నుంచి సేకరించిన ధాన్యాన్ని కొందరు రైస్‌మిల్లర్లు పందికొక్కుల్లా మెక్కుతున్నారనీ, రాష్ట్ర ప్రభుత్వానికి సకాలంలో ఇవ్వడం లేదని విమర్శించారు. ఆ బాధ నుంచి విముక్తి పొందేందుకు ప్రతి మండల కేంద్రంలోనూ ఓ రైస్‌మిల్లును, గోడౌన్‌లను మహిళా సంఘాలతో కట్టించి నిర్వహణ బాధ్యతను అప్పగిస్తామని ప్రకటించారు. మహిళా సంఘాలు మిల్లింగ్ చేసి ఆ బియ్యాన్ని రాష్ట్ర ప్రభుత్వానికి, ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియాకు సరఫరా చేయాల్సి ఉంటుందన్నారు. పాఠశాలలు, కాలేజీలు, హాస్టళ్లకు చేసే ఆహార సరఫరాను కూడా మహిళా సంఘాలకే అప్పగించనున్నట్టు ప్రకటిం చారు. అందుకోసం విధి, విధానాలు రూపొందించాలని ఉన్నతాధికారులను ఆదేశించారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా శనివారం హైదరాబాద్‌లోని పరేడ్ గ్రౌండ్స్‌లో ఇందిరా మహిళాశక్తి సభను నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళా సంఘాలకు చెందిన 150 ఆర్టీసీ అద్దె బస్సులకు మంత్రులు పొన్నం ప్రభాకర్, సీతక్కతో కలిసి సీఎం రేవంత్‌రెడ్డి పూజ చేశారు. అనంతరం బస్సులను జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం సభా ప్రాంగణంలో మహిళా సంఘాలు ఏర్పాటు చేసిన సోలార్, ఫుడ్, కుట్టుమిషన్ స్టాళ్లను డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, సీతక్క, కొండా సురేఖ, పొన్నం ప్రభాకర్, జూపల్లి, తదితరులతో కలిసి సీఎం పరిశీలించారు. సభ్యులను ఆయా స్టాళ్ల గురించి అడిగి వివరాలు తెలుసుకున్నారు. మహిళా సంఘాలకు కేటాయించిన సోలార్ ప్లాంట్లను వర్చువల్ పద్ధతిలో ప్రారంభించారు. అనంతరం సభలో స్వయం సహాయక సంఘాలకు రూ.22, 794.22 కోట్ల ఇందిరా శక్తి చెక్కును ఆవిష్కరించారు. బీమా, ప్రమాద బీమాకు సంబంధించి రూ.44.80 కోట్ల చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్రంలో పదేండ్ల పాటు మహిళలకు పట్టిన చంద్రగహణం వీడిందన్నారు. డ్వాక్రా గురించి గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఒక్కసారి కూడా ఆలోచించలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో 15 నెలల్లో తమ ప్రభుత్వం ఆధ్వర్యంలో ప్రజాపాలన తెచ్చిన మార్పు స్పష్టంగా కనిపిస్తోందని వ్యాఖ్యానించారు. ఇందిరమ్మ రాజ్యంలో మహిళలు స్వేచ్ఛ, ఆత్మగౌరవాన్ని అనుభవిస్తున్నారనీ, తమ గళం వినిపిస్తున్నారని చెప్పారు. గతంలో వివక్షను ఎదుర్కొన్న మహిళ నేడు తలెత్తుకుని రాజధానిలో నిలబడిందన్నారు. ఇందిరమ్మ రాజ్యం వచ్చాక మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించామన్నారు. వారిని ఆర్థికంగా బలోపేతం చేసేందుకు అమ్మ ఆదర్శ పాఠశాలల నిర్వహణ, రెసిడెన్షియల్ స్కూళ్ల విద్యార్థుల యూనిఫాంలు కుట్టే పని వారికి అప్పగించినట్టు తెలిపారు.

మిగతా 9లో..

## రాష్ట్ర ప్రయోజనాల పరిరక్షణకు అందరూ ఏకం కావాలి

● అఖిలపక్ష ఎంపిల సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క




టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

రాష్ట్ర అభివృద్ధి కోసం చిత్తశుద్ధితో కృషి చేస్తామని డిప్యూటీ సిఎం మల్లు భట్టి విక్రమార్క ప్రకటించారు. తెలంగాణ ప్రయోజనాల కోసం అందరం ఏకం కావాలని డిప్యూటీ సిఎం పిలుపునిచ్చారు. రాష్ట్ర నిధులపై పార్లమెంట్ ఉభయ సభల్లో వాయిదా తీర్మానాలు ఇవ్వాలని భట్టి సూచించారు. రాష్ట్రానికి వచ్చిన నిధులు, రావాల్సిన నిధులపై ఎంపిలకు ఆయన అవగాహన కల్పించారు. పార్లమెంట్ లో రాష్ట్రానికి రావాల్సి నిధులపై ప్రశ్నించాలని డిప్యూటీ సిఎం సూచించారు. త్వరలోనే మరోసారి ఎంపిలతో సమావేశం నిర్వహిస్తామని తేదీని త్వరలో ప్రకటిస్తామని డిప్యూటీ సిఎం తెలిపారు. ముఖ్యంగా మెట్రో విస్తరణ, మూసీ ప్రక్షాళన, ఆర్‌ఆర్‌ఆర్‌కు నిధులు, ఫ్యూచర్ సిటీకి కేంద్రం నుంచి నిధులు రాబట్టేందుకు పార్లమెంట్‌లో అనుసరిం చాల్సిన వ్యూహంపై చర్చించేందుకు డిప్యూటీ సిఎం మల్లు భట్టి విక్రమార్క అధ్యక్షతన శనివారం ప్రజాభవన్‌లో ఈ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి కాంగ్రెస్ నుంచి గెలుపొందిన లోక్‌సభ స భ్యులు, రాజ్యసభ ఎంపిలు సమావేశానికి హాజరు కాగా, వీరితో పాటు ఎంఐఎం అధినేత, హైదరాబాద్ ఎంపి అసదుద్దీన్ ఓవైసీ హాజరయ్యారు. ఈ సమావేశానికి రావాలని కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్‌కి భట్టి విక్రమార్క స్వయంగా ఫోన్ చేసి ఆహ్వానించారు. బిఆర్ఎస్ రాజ్యసభ్య సభ్యులకు కూడా ఆహ్వానం పంపారు. వీరితోపా టు ఎంఐఎం అధినేత, హైదరాబాద్ ఎంపి అసదుద్దీన్‌ను సైతం ఆహ్వానించారు. ఉన్నత భావాలతో ఎంపిల సమావేశం ఏర్పాటు రాష్ట్రానికి రావాల్సిన నిధుల గురించి ఎంపిలందరూ పార్టీలకు అతీతంగా కేంద్ర ప్రభుత్వాన్ని కలిసి వివరించాలని డిప్యూటీ సిఎం పేర్కొన్నారు. ఉన్నత భావాలతో ఎంపిల సమావేశం ఏర్పాటు చేశామన్నారు. కేంద్రం నుంచి రావాల్సిన నిధుల కోసం పోరాడాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వాన్ని కలవడంతో పాటు పార్లమెంట్‌లో సమస్యలను లేవనెత్తాలని భట్టి సూచించారు. కేంద్రం నుంచి రాష్ట్రానికి రావాల్సిన వివిధ ప్రాజెక్టులు, అభివృద్ధి పనులకు సంబంధించి అనుమతులు, నిధులు దశాబ్దకాలంగా అపరిశుభ్రంగా ఉన్న విషయాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, తాను, రాష్ట్ర మంత్రులు, ఉన్నతాధికారులు పలు వేదికల్లో ప్రధాని మోడీ నుంచి కేంద్ర మంత్రుల దృష్టికి తీసుకెళ్లామన్నారు. రాష్ట్ర ప్రయోజనాల రీత్యా రాజకీయాలకు అతీతంగా రాష్ట్ర ప్రజల ప్రయోజనం కోసం సిఎం రేవంత్ రెడ్డి ఈ సమావేశాన్ని ప్రత్యేకంగా ఏర్పాటు చేయించారని డిప్యూటీ సిఎం తెలిపారు. ప్రత్యేక రాష్ట్రం ఏర్పడి దశాబ్ద కాలం అయినా కేంద్ర నుంచి, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నుంచి పెద్ద ఎత్తున బకాయిలు రావాల్సి ఉందని, రాష్ట్ర ఎంపిలంతా కలిస్తేనే వీటిని సాధించేందుకు అవకాశం ఉంటుందని ఈ సమావేశం ఏర్పాటు చేశామని ఆయన తెలిపారు. రానున్న పార్లమెంట్ సమావేశాలు ప్రారంభానికి ఒక రోజు ముందు లేదా సమావేశాల మధ్యలో ఢిల్లీలో అఖిలపక్ష పార్టీల ఎంపిల సమావేశం ఏర్పాటు చేసి పెండింగ్ సమస్యలకు సంబంధించిన పూర్తి సమాచారం ఇచ్చేందుకు ప్రయత్నం చేస్తామని తెలిపారు.

## 12 నుంచి అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు

● తొలిరోజు ఉభయసభలను ఉద్దేశించి గవర్నర్ ప్రసంగం
● 27 వరకు సాగనున్న సభలు నోటిఫికేషన్ జారీ

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :



తొలి రోజు ఉదయం పదకొండు గంటలకు సభ ప్రారంభమవుతుంది. ఉభయ సభలను ఉద్దేశించి గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ప్రసంగిస్తారు. ఈ మేరకు శాసనసభ కార్యదర్శి వి.నరసింహాచార్యులు శుక్రవారం నోటికేషన్ జారీ చేశారు. ఇదిలావుండగా గురువారం రాత్రి జరిగిన మంత్రి వర్గ సమావేశంలో బడ్జెట్ సమావేశాలను ఈ నెల 12 నుంచి 27 వరకు నిర్వహించాలని నిర్ణయం తీసుకున్న విషయం తెలిసిందే. 12న ఉభయ సభలను ఉద్దేశించి గవర్నర్ ప్రసంగంతో ప్రారంభమై 13న సభలో గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చ జరుగుతుంది. ఆ మరుసటి రోజు 14న హెూలీ పండుగ సెలవు దినం కావడంతో ఈ నెల 15 శనివారం బడ్జెట్ సమావేశాలు ప్రారంభమవుతాయా, లేక శని, ఆది వారాలు సెలవు దినాలు మినహాయించి సోమవారం 17 నుంచి నిరవధికంగా జరుగుతాయా అనేడి తెలియాల్సి ఉంది.

since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com



## నిధులు కేటాయించాలని ఎంపీ అరవింద్‌కు వినతి...



టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

వైకుంఠ ధామ ప్రహరికి, ఓవర్గానికి చెందిన కమ్యూనిటీ భవనం నిర్మాణానికి నిధులు కేటాయించాలని కోరుతూ శనివారం ఎడపల్లి మండల బిజెపి నాయకులు ఎంపీ అరవింద్ కు వినతిపత్రం అందజేశారు. ఈమేరకు ఎడపల్లి మండల కేంద్రంలోని బ్రాహ్మణ వైకుంఠ ధామంకి ప్రహరీగోడ అలాగే రజక సంఘం కమ్యూనిటీ హాల్ కోసం ఎంపీ నిధులు కేటాయించాలని కోరుతూ బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు కందగట్ల రాంచందర్ ఆధ్వర్యంలో ఇందూర్ పార్లమెంట్ సభ్యులు ధర్మపురి అర్వింద్ కి వినతి పత్రం అందజేశారు. దీనికి సానుకూలంగా స్పందించినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు మల్లెపూల శ్రీనివాస్, నాయకులు ప్యాట గంగాధర్, బ్రాహ్మణ సంఘం ప్రతినిధులు శ్రీపాద శర్మ, బంటు వైద్య, చిట్టెపు రాంగోపాల్, హన్మాండ్లు, తదితరులు పాల్గొన్నారు.

## మహిళల పట్ల అడుగడుగున అవమానం వివక్షత కొనసాగుతోంది

### మహిళలు అన్ని రంగాల్లో సమానత్వం కోసం ఉద్యమించాలి

### ప్రముఖ విద్యావేత్త డాక్టర్ నాగేశ్వరరావు




టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

స్త్రీ లేనిదే జననం లేదు, స్త్రీ లేనిదే సృష్టి లేదని అలాంటి స్త్రీ నేటికీ సమానత్వాన్ని అందుకోలేకపోతున్నదని, ఆమె పట్ల ఆధునిక యుగంలోనూ అడుగడుగునా అవమానం వివక్షత కొనసాగుతున్నదని విద్యావేత్త డాక్టర్ నాగేశ్వరరావు అన్నారు. తెలంగాణ ఆల్ పెన్షనర్స్ ఆధ్వర్యంలో శనివారం మల్లు స్వరాజ్యం ట్రస్ట్ భవనంలో జరిగిన అంతర్జాతీయ మహిళా దినోత్సవానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. మహిళలు తమకు ఓటు హక్కు కావాలని, సమాన పనికి సమాన వేతనం, పని గంటలు తగ్గించాలని పోరాటం చేసిన ఫలితంగా మహిళా దినోత్సవం వచ్చిందని ఆయన అన్నారు. జిల్లా నాయకులు ఈ.వి.ఎల్ నారాయణ అధ్యక్షతన జరిగిన ఈ సభలో జన విజ్ఞానవేదిక నాయకులు విజయానందరావు మాట్లాడుతూ మహిళలు అంటే కేవలం వంటింటికే పరిమితం కాదని, అనేక రంగాల్లో తాము సైతం మగ వారితో సమానంగా రాణిస్తున్నారని అన్నారు. జిల్లా నాయకులు నరేందర్ మాట్లాడుతూ ఆమె అడుగడుగునా అవమానాలను ఎదుర్కొంటుందని, శతాబ్దాల కాలంగా సమానత్వ సాధనకై వివిధ ఆర్థిక, రాజకీయ రంగాలలో మహిళలు సాధించిన విజయానికి ఇది ప్రతీకని అంతర్జాతీయంగా ఏంతో ఘనంగా నిర్వహిస్తున్నారని అన్నారు. మనదేశంలో మహిళలకు నాటి నుండి నేటిదాకా పనికి గుర్తింపు, విలువ కట్టని సమాజం ఉందని ఆయన అన్నారు. ఇందులో భాగంగా పలువురు మహిళలను ఘనంగా సన్మానించారు. ఈ సమావేశంలో పుష్పవల్లి, దీన సుజాన, స్వర్ణలత, ఎలిజిబెత్, కళావతి, శిర్ప హనుమాన్లు, ఎస్ ప్రసాదరావు, భోజారావు , రామ్మోహన్, మదన్ మోహన్, తదితరులు పాల్గొన్నారు.

## మహిళ యోగ శిక్షకులకు ఘన సన్మానాలు



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని నిజామాబాద్ జిల్లాలోని వివిధ మండలాలలో గల యోగ శిక్షకులను యోగ అసోసియేషన్ ఆఫ్ నిజామాబాద్ జిల్లా తరపున ఘనంగా సత్కరించారు. జిల్లా సంఘం ప్రధాన కార్యదర్శి గంగాధర్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా జిల్లా యోగా అసోసియేషన్ అధ్యక్షురాలు కాళే ఐశ్వర్య, కోశాధికారి కమలవాని, ఉపాధ్యక్షురాలు రజిత, యోగ అసోసియేషన్ సభ్యులు ఎస్. సంగీత, వీణ, అన్నపూర్ణ, భార్గవి, శ్రీలత, సుధా, స్వప్న , జాతీయ క్రీడాకారులైన శ్రీనిధిని, శ్లోకాచారిని ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన ప్రముఖ న్యాయవాది రాజ్ కుమార్ సుబేదార్, ఆయుర్వేద వైద్యులు విజయ్ భాస్కర్, అసోసియేషన్ సభ్యులైన అశోక్, లోహిదాసు, సూరిశెట్టి ప్రవీణ్, సాయిలు, సాయి శ్రీధర్ నాయక్, శ్రీనివాస్, శేఖర్, సాయి కృష్ణ తదితరుల చేతుల మీదుగా సన్మానించారు.

## ఆరోగ్యం విషయంలో అశ్రద్ధ చేయొద్దు

### ప్రముఖ గైనకాలజిస్ట్ డాక్టర్ వనం అరుణ

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ




మహిళలు ఆరోగ్యం విషయంలో ఎట్టి పరిస్థితుల్లో అశ్రద్ధ వహించ రాదని ప్రముఖ స్త్రీ వైద్య నిపుణులు డాక్టర్ వనం అరుణ పిలుపు నిచ్చారు. అంత ర్జాతీయ మహిళా దినోత్సవం సంద ర్భంగా రోటరీ క్లబ్ జేమ్స్ ఆధ్వ ర్యంలో నిజామాబాదు మహిళా పాలిటెక్నిక్ కళాశాలలో శనివారం ఆరొగ్య అవగాహన సదస్సు నిర్వహించారు. ప్రముఖ గైనకాలజీ వైద్యురాలు డాక్టర్ అరుణ మాట్లాడుతూ ఆరోగ్యం విషయంలో అశ్రద్ధ పనికిరాదన్నారు. మన సమాజ అభివృద్ధికి, కుటుంబ ఆరోగ్యానికి మహిళల ఆరోగ్యం అత్యంత ముఖ్యమైనదని అన్నారు. అనంతరం డాక్టర్ అరుణతో పాటు కళాశాల అసిస్టెంట్ ప్రిన్సిపాల్ సుజాతను రోటరీ క్లబ్ ఆద్వర్యంలో సన్మానించారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అద్యక్షుడు పద్మ శ్రీనివాస్, ప్రోగ్రామ్ చైర్మెన్ కోటగిరి చంద్రశేఖర్, ప్రధాన కార్యదర్శి గౌరీ శంకర్ పాల్గొన్నారు.

## బోధన్ లయన్స్ ఆసుపత్రిలో ఆరోగ్యశ్రీ సేవలు...

### నూతన వాటర్ ప్లాంట్ ప్రారంభం...
### జనరల్ ఆస్పత్రికోసం బిల్డింగ్ పరిశీలన...
### కళ్యాణ లక్ష్మి,షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ...
### నర్సింగ్ స్కూల్ కోసం స్థల పరిశీలన...
### మహిళ దినోత్సవం సందర్భంగా
### మహిళలకు సన్మానం...
### పలు కార్యక్రమాలలో పాల్గొన్న కలెక్టర్,ఎమ్మెల్యే...



టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

బోధన్ పట్టణంలోని లయన్స్ కంటి ఆసుపత్రిలో నూతనంగా అందుబాటులోకి వచ్చిన రాజీవ్ ఆరోగ్యశ్రీ సేవలను, నూతన వాటర్ ప్లాంట్ ను శనివారం ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి, కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతుతో కలిసి ప్రారంభించారు. నూతనంగా నిర్మించదల్చిన లయన్స్ జనరల్ హాస్పిటల్ కోసం కంటి ఆసుపత్రి పక్కనే అందుబాటులో గల భవనాన్ని పరిశీలించారు. అధునాతన సదుపాయాలతో కూడిన మొబైల్ ఐ స్క్రీనింగ్ వ్యాన్ ను సందర్శించి, ఈ సంచార వాహనం ద్వారా గ్రామీణ ప్రజలకు అందిస్తున్న సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం టీటీడీ కల్యాణ మండపంలో కళ్యాణ లక్ష్మి,షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని చెక్కులను పంపిణీ చేశారు. మహిళ దినోత్సవం సందర్భంగా మహిళలను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ..గడిచిన పాతికేళ్ల నుండి ట్రస్టు ఆధ్వర్యంలో బోధన్ లయన్స్ కంటి ఆసుపత్రి ద్వారా నామమాత్రపు రుసుముతో ప్రజలకు నేత్ర వైద్య సేవలు అందిస్తున్నారని అన్నారు. ఈ నేపథ్యంలో పేద ప్రజలకు పూర్తి స్థాయిలో ఉచితంగా కంటి ఆపరేషన్లు జరగాలనే ఉద్దేశంతో లయన్స్ ఆసుపత్రికి రాజీవ్ ఆరోగ్యశ్రీ సేవలను వర్తింపజేయడం జరిగిందన్నారు. తెల్ల రేషన్ కార్డు కలిగిన వారికి ఆరోగ్యశ్రీ ద్వారా ఉచితంగా కంటి పరీక్షలు, అవసరమైన వారికి ఎలాంటి ఖర్చు లేకుండా శస్త్ర చికిత్సలు చేస్తారని అన్నారు. కంటి చికిత్సలతో పాటు ఇతర వైద్య సేవలను కూడా విస్తరించేలా లయన్స్ జనరల్ ఆసుపత్రి ఏర్పాటుకు ట్రస్టు నిర్వాహకులు ముందుకు రావడం పట్ల ఎమ్మెల్యే వారిని అభినందించారు. లయన్స్ జనరల్ హాస్పిటల్ నిర్మాణానికి అవసరమైన స్థలాన్ని కేటాయించేందుకు చొరవ చూపుతామని అన్నారు. అన్ని వర్గాల ప్రజలకు మేలు చేకూరాలన్నదే తమ ప్రభుత్వ ధ్యేయమని స్పష్టం చేశారు. ప్రజలకు మరింత మెరుగైన వైద్య సేవలను అందుబాటులో తెచ్చేందుకు లయన్స్ ఆసుపత్రి ట్రస్టుకు తోడ్పాటు అందిస్తున్నామని ఎమ్మెల్యే తెలిపారు. ప్రభుత్వ నర్సింగ్ స్కూల్ నిర్మాణం కోసం బోధన్ పట్టణ శివారులోని అంబం గేట్ వద్ద గల ఎన్.ఎస్.ఎఫ్ స్థలాన్ని ఎమ్మెల్యే, కలెక్టర్ పరిశీలించారు. రోడ్డు రవాణా వసతి వంటి వాటికి అనువైన వాతావరణం ఉండడాన్ని గమనించిన కలెక్టర్, సమగ్ర వివరాలతో ప్రతిపాదనలు పంపాలని స్థానిక అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ వికాస్ మహతో, ఉర్దూ అకాడమీ ఛైర్మెన్ తాహెర్ బిన్ అందాన్, గ్రంథాలయ ఛైర్మెన్ అంతిరెడ్డి రాజిరెడ్డి, గడుగు గంగాధర్, తహసీల్దార్ విట్టల్, ఏసీపీ శ్రీనివాస్, సీఐ లు వెంకటనారాయణ, విజయ్ బాబు, నాయకులు కేశవేణు, పట్టణ అధ్యక్షుడు పాషా మొయినుద్దీన్, లయన్స్ కంటి ఆసుపత్రి ప్రతినిధులు బసవేశ్వర రావు, కొడాలి కిషోర్, నరసింహ రెడ్డి, శ్రీనివాస రావు, ఉమేష్ షిండే, ప్రతాప్ గుప్తా, శ్రీనివాస రావు, మున్సిపల్ మాజీ కౌన్సిలర్లు తూము శరత్ రెడ్డి, శ్రీకాంత్ గౌడ్, మీర్ నజీర్ అలీ, ఇమ్రాన్, ధూప్ సింగ్, వివిధ శాఖల అధికారులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మహిళలకు రాజకీయ సుస్థిరత కాంగ్రెస్ తోనే సాధ్యం

### కాంగ్రెస్ పార్టీ నగర అధ్యక్షురాలు మఠం రేవతి

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని నిజామాబాద్ నగరంలోని అభయ హస్తం కాలనీలో సభను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మహిళా విభాగం నగర అధ్యక్షురాలు మఠం రేవతి, రాష్ట్ర ఉపాధ్యక్షురాలు అపర్ణ ను అభయహస్తం కాలనీ మహిళలు శాలువా కప్పి సన్మానించారు. అదేవిధంగా స్వీట్లు పంచుకుని మహిళా దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా హాజరైన కాంగ్రెస్ పార్టీ మహిళా విభాగం నగర అధ్యక్షురాలు మఠం రేవతి, రాష్ట్ర ఉపాధ్యక్షురాలు అపర్ణ, ఐ ఎన్ టి యు సి నాయకులు మల్యాల గోవర్ధన్ లు మాట్లాడుతూ మహిళల సుస్థిరమైన రాజకీయం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని అన్నారు. అందుకు నిదర్శనంగా ఈ దేశానికి తొలి మహిళా ప్రధానమంత్రి ఇందిరా గాంధీ, తొలి మహిళ రాష్ట్రపతి ప్రతిభాపాటిల్ లాంటి అనేక మంది మహిళలకు రాజకీయ భవిష్యత్తు పురుషులతో సమానంగా కల్పించిన ఘనత కాంగ్రెస్ పార్టీకి మాత్రమే సాధ్యమని అన్నారు. మహిళలకు ఆర్థిక స్వాతంత్రం లభించినప్పుడు మాత్రమే నిజమైన సాధికారత ఏర్పడుతుందని, అందులో భాగంగానే మహిళల అభివృద్ధి కోసం రాష్ట్రంలోని రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం మహిళలను చేయాలని అనేక పథకాలను ప్రారంభించి అమలు చేస్తుందని అన్నారు. రాబోయే కాలంలో మహిళల సాధికారతకు అభివృద్ధికి కట్టుబడి ఉన్నందున మహిళలు కాంగ్రెస్ పార్టీకి అండగా నిలబడి రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో సగభాగం పదవులు కైవసం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అభయ హస్తం కాలనీ నాయకులు మంజుల, స్వరూప, కల్పన, లావణ్య, సావిత్రి, లక్ష్మి, కావేరి, కాంగ్రెస్ పార్టీ మహిళా విభాగం నాయకులు మలైకా బేగం, సుజాత, విజయరాణి, స్వర్ణ, స్వరాజ్యం, భూలక్ష్మి, మీనా తదితరులు పాల్గొన్నారు.

## మాజీ మేయర్ కుటుంబాన్ని పరామర్శించిన బిగాల



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

నిజామాబాద్ నగర మాజీ మేయర్ ఆకుల సుజాత శ్రీశైలం కుటుంబాన్ని నిజామాబాద్ అర్బన్ మాజీ ఎమ్మెల్యే బిగాల గణేష్ గుప్తా పరామర్శించారు. ఆకుల సుజాత శ్రీశైలం పెద్ద కుమారుడు ఇటీవల ప్రమాదవశాత్తు మరణించిన విషయాన్ని తెలుసుకున్న బిగాల ఆ కుటుంబాన్ని సందర్శించి పరామర్శించారు. అదేవిధంగా ధైర్యాన్ని కోల్పోవద్దని భరోసా ఇచ్చారు. మాజీ ఎమ్మెల్యే బిగాల గణేష్ గుప్తా వెంట భారత రాష్ట్ర సమితి పార్టీ నగర అధ్యక్షుడు సిర్ప రాజు, వి. సత్య ప్రకాష్, చింతకాయల రాజు, మాకు రవి, ఎండల ప్రసాద్, ప్యాట సంతోష్ తదితరులు ఉన్నారు.

## జే సి ఐ ఇందూర్ ఆధ్వర్యంలో మహిళలకు సన్మానం




టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

జేసీఐ ఇందూరు ఆధ్వర్యంలో నిజామాబాదు నగరంలోని వీఎన్నార్ పాఠశాలలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళా కానిస్టేబుళ్ళతో పాటు జేసీస్ వ్యవస్థాపక అధ్యక్షురాలు కళాలలితను సన్మానించారు. అనంతరం వీఎన్నార్ పాఠశాల విద్యార్థుల మాతృమూర్తులకు వివిధ రకాల ఆటల పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. జేసీఐ అధ్యక్షురాలు మాట్లాడుతూ మహిళలు అన్నిరంగాల్లో ముందుండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి జైపాల్ కాలే, పూర్వాధ్యక్షులు గంగాదాస్, యాదేష్ గౌడ్, లావణ్య, నయన్, జెసిఐ సభ్యులు సుకన్య, ప్రసన్న, రమాదేవి, రమ్య, వీణ పాల్గొన్నారు.

## ఎడపల్లిలో ఘనంగా మహిళా దినోత్సవం...



టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి



అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని ఎడపల్లి మండలంలోని ఓ ప్రైవేట్ పాఠశాలల్లో, మహిళలను, విద్యార్థులతల్లులను, ఉపాద్యాయులను, మాజీప్రజాప్రతినిధులను పాఠశాల సిబ్బంది ఘనంగా సన్మానించారు. ఈమేరకు మహిళ ఉపాధ్యాయులను, ప్రధానోపాధ్యాయులను, తల్లులను శాలువలతో, పూలమాలలతో సత్కరించారు. అంతకుముందు విద్యార్థుల తల్లులకు ఆటల పోటీలను నిర్వహించి బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా మాజీ జడ్పీ వైస్ చైర్మన్ రజితయాదవ్ మాట్లాడుతూ. పురుషులతో పాటు మహిళలకు సమాన హక్కులు కల్పించాలని, ప్రస్తుత సమాజంలో మహిళలపై జరుగుతున్న హింసను ప్రతి ఒక్కరు ఖండించాలని అన్నారు. మహిళా దినోత్సవం రోజున మాత్రమే మహిళలను గౌరవించడం కాకుండా ప్రతి రోజు మహిళల పట్ల విధేయత చూపాలని కోరారు. ఒక్కరోజు మాత్రమే మహిళా దినోత్సవం కాదని ప్రతిరోజు కూడా మహిళా దినోత్సవమేనని పేర్కొన్నారు. మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారని, ప్రస్తుత కాలంలో ప్రతీ రంగంలోకి మహిళలు అడుగిడుతురన్నారు. ప్రతీ ఒక్కరూ అన్నిరంగాల్లో రాణించాలన్నారు. ఒకరిపై ఆధార పడకుండా మహిళలు తమ సమస్యలు తామే పరిష్కరించేందుకు కృషి చేయాలన్నారు. తమ కూతుళ్ళకు కొడుకులతో సమానంగా ఉన్నత విద్యను అందిస్తే పురుషులతో సమానంగా ఎదగగలరని చెప్పారు. మహిళలు అన్నిరంగాల్లో సాధికారత సాధించినప్పుడే అటు గ్రామ ప్రగతితో పాటు దేశ ప్రగతి సాధ్యమన్నారు. మహిళా దినోత్సవం ప్రాముఖ్యతను, ప్రపంచంలో మహిళలు సాధించిన విజయాలను వివరించారు. మహిళలు సమాజంలో సగ భాగమని, ప్రభుత్వం కూడా అన్ని రంగాలలో ముఖ్యంగా రాజకీయాల్లోనూ 50 శాతం రిజర్వేషన్లు ఇచ్చి ప్రోత్సహిస్తోందని అన్నారు. నేటి సమాజంలో మహిళలపై వివక్షత కొనసాగు తోందని దీనిని రూపుమాపాల్సిన బాధ్యత అందరిపై ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక మహిళలతో పాటు పాఠశాల కరెస్పాండెంట్ సురేష్, మాధవి, ఉపాధ్యాయులు తదితరులు ఉన్నారు.

since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
ఆదివారం,
09-03-2025


# రోటరీ క్లబ్ ఆఫ్ జెమ్స్ ఆధ్వర్యంలో హైజిన్ అవగాహన కార్యక్రమం

### పలువురు మహిళలకు ఘన సన్మానాలు

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

మహిళా దినోత్సవం సందర్భంగా రోటరీ క్లబ్ జెమ్స్ నిజామాబాద్ ఆధ్వర్యంలో హైజీన్ అవగాహన కార్యక్రమం కంటేశ్వర్ లోని స్థానిక మహిళ పాలిటెక్నిక్ కళాశాలలో నిర్వహించారు.ఈ ప్రత్యేక సందర్భాన్ని పురస్కరించుకుని రోటరీ క్లబ్ ఆఫ్ జెమ్స్ అధ్యక్షుడు పద్మ శ్రీనివాస్ రోటరీ క్లబ్ ఆఫ్ జెమ్స్ నిజామాబాద్ తరపున హైజీన్ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించడం చాలా సంతృప్తిగా ఉందన్నారు. మన సమాజ అభివృద్ధికి, కుటుంబ ఆరోగ్యానికి మహిళల ఆరోగ్యం అత్యంత ముఖ్య మైనదని, అయితే ఆరోగ్యంగా ఉ ఒడటం కోసం హైజీన్ పాటించడం అత్యంత అవసరం అని సూచించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రోటేరియన్ డాక్టర్ అరుణ వనంకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేసారు.వారి అనుభవం,విలువైన సూచనలు మనందరికీ ఉపయోగ పడతాయని విశ్వ




స్తున్నానన్నారు. మహిళా దినోత్సవం పురస్కరించుకొని డాక్టర్ అరుణ, అనుప, కళాశాల అసిస్టెంట్ ప్రిన్సిపల్ సుజాత ను రోటరీ క్లబ్ జెమ్స్ తరపున ఘనంగా సన్మానించారు. అనంతరం సంపూర్ణ ఆరోగ్యం కోసం తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సూచనలు చేశారు. రోజువారీ శుభ్రత:హైజీన్ ప్రొడక్ట్స్ సరిగ్గా ఉపయోగించడం, సమయానుసారంగా హైజీన్ ఉత్పత్తులను మార్చుకోవడం, ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోవడం, తగినంత నీరు తాగడం, రోటరీ క్లబ్ ఆఫ్ జెమ్స్ నిజామాబాద్ తరపున, విద్యార్థినిల ఆరోగ్యానికి సంబంధించి అవగాహన కల్పించేందుకు మా వంతు సహాయాన్ని అంది స్తున్నా మన్నారు. ఈ రోజు కార్యక్రమంలో భాగంగా విద్యార్థి నులకు సానిటరీ ప్యాడ్స్ పంపిణీ చేసి ఆరోగ్యంపై మరింత అవగాహన కల్పించేందుకు పలు కార్యక్రమాలు నిర్వహి స్తామన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ అరుణ వనం విలువైన సమయాన్ని వెచ్చించి విద్యార్థినిలకు హైజిన్ గురించి పూర్తి అవగాహన కల్పించి వారి ప్రశ్నలకు సమాధానాలు ఇస్తూ చాలా చక్కటి అవగాహన సదస్సు నిర్వహించినందుకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో భాగస్వాములైన ముఖ్య అతిథి లిడాక్టర్ అరుణ వనంకు కళాశాల ప్రిన్సిపల్, ఇతర గౌరవనీయ అతిథులకు ఈ చక్కటి కార్యక్రమాన్ని ప్రోగ్రాం చైర్మన్ గా వ్యవహరించిన కోటగిరి చంద్రశేఖర్, పాల్గొన్న ప్రధాన కార్యదర్శి గౌరీ శంకర్, మెంబర్స్ కు ప్రతి ఒక్కరికీ నా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

## ఆశ వర్కర్లకు గొడుగులు అందజేసిన ఇన్నర్ వీల్ క్లబ్




టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

ఇన్నర్ వీల్ క్లబ్ నిజామాబాద్ ఆధ్వర్యంలో ఆశా వర్కర్లకు గొడుగులు పంపిణీ చేశారు. ఇన్నర్ వీల్ క్లబ్ ఆఫ్ నిజామాబాద్ అధ్యక్షురాలు రూప మిట్టల్ ఆధ్వర్యంలో నిజామాబాద్ నగరంలోని పూసల గల్లీలో గల అంగన్వాడి కేంద్రంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ప్రభుత్వపరంగా నిర్వహించే కార్యక్రమాలలో ఎండనక వాననక తిరుగుతూ పని చేసే ఆశ వర్కర్లకు తమ వంతు సహకారం అందిస్తూ అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఈ గొడుగులను అందజేసినట్లు అధ్యక్షురాలు రూపా మిట్టల్ తెలిపారు. ఈ కార్యక్రమంలో క్లబ్ సభ్యురాలు సప్న అగ్రేజ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ లక్ష్మీ నరసింహస్వామి ఆలయంలో పూజా సామాగ్రి విక్రయ వేలం...

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి



మార్చ్ 29న శనివారం అమావాస్య సందర్భంగా ఎడపల్లి మండలం జానకంపేట్ శ్రీలక్ష్మీ నరసింహ స్వామి ఆలయం వద్ద గల పవిత్ర అష్టముఖి కోనేరులో స్నానాలు ఆచరించడానికి భక్తులు వేలాదిగా తరలి రానున్నారు.దీని దృష్ట్యా ఆలయం వద్ద పూజ సామగ్రి, ప్రసాద విక్రయ వేలంతో పాటు సైకిల్ స్టాండ్ ఏర్పాటు కు వేలం పాటను ఈనెల 12న బుధవారం నిర్వహించ నున్నట్లు ఆలయ ఈఓ వేణు తెలిపారు.శ్రీలక్ష్మీ నర సింహస్వామి ఆలయం ఆవరణలో కొబ్బరి కాయలు,పూజ సామగ్రి,ప్రసాదం విక్రయం చేయదలచిన వారు బుధవారం ఉదయం 10 గంటలకు ఆలయ ప్రాంగణంలో నిర్వహించే వేలం పాటలో పాల్గొనాలని కోరారు.కొబ్బరికాయలు పూజ సామాగ్రి, నవదాన్యాలకి రూ.5వేలు,లడ్డు పులిహోరకు రూ.5వేలు, సైకిల్ స్టాండ్ పార్కింగ్ కొరకు రూ.వెయ్యి డిపాజిట్ చెల్లించాలన్నారు.

# తెలంగాణ సిఖ్ సొసైటీ సేవలు ప్రశంసనీయం

### కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ జిల్లా ప్రతినిధి





తెలంగాణ సిఖ్ సొసైటీ ద్వారా అందిస్తున్న సేవలు ప్రశంసనీయం అని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు అభినందించారు. తెలంగాణ సిఖ్ సొసైటీ వుమెన్ డెవలప్మెంట్ హబ్ శంకుస్థాపన కార్యక్రమాన్ని పురస్కరించుకుని శనివారం నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని సుభాష్ నగర్ లో గల ఆర్ అండ్ బీ గెస్ట్ హౌస్ పక్కన ఉచిత నేత్ర, దంత వైద్య శిబిరాలను నిర్వహించారు.ఈ కార్యక్రమానికి కలెక్టర్ రాజీవ్ గాంధీ హను మంతు ముఖ్య అతిథిగా విచ్చేసి,వైద్య శిబిరాలు ప్రారంభించగా, తెలంగాణ సిఖ్ సొసైటీ రాష్ట్ర అధ్యక్షులు, రిటైర్డ్ డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ (డీ.జీ.పీ) తేజ్ దీప్ కౌర్ పాల్గొన్నారు. వైద్య శిబిరాలను ప్రారంభించిన సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.., తెలంగాణ సిఖ్ సొసైటీ ద్వారా చేపడుతున్న సహాయ సంక్షేమ కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అనంతరం పాములబస్తీలో గల గురుద్వారాలో కలెక్టర్, రిటైర్డ్ డీజీపీ ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు. తెలంగాణ సిఖ్ సొసైటీ వుమెన్ డెవలప్మెంట్ హబ్ కు శంకుస్థాపన చేశారు. గురుద్వారాకు ఆనుకుని రేకుల షెడ్లలో నివాసాలు ఉంటున్న సిక్కు కుటుంబాల ఇళ్లను సందర్శించి వారి జీవన స్థితిగతులను కలెక్టర్ క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. అర్హులైన వారికి పక్కా ఇళ్లు మంజూరు చేయాలని రిటైర్డు డీజీపీ కోరగా, కలెక్టర్ సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమాల్లో సిఖ్ సొసైటీ ప్రతినిధులు సర్దార్ దర్శన్ సింగ్ సోఖీ, మహేందర్ సింగ్, దీప్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

## హెల్పింగ్ హాండ్స్ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవం

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ







ఉమెన్స్ హెల్పింగ్ హాండ్స్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా నిజామాబాద్ లోని న్యూ ఎన్జీవోస్ కాలనీలో వున్న స్నేహ సొసైటీ స్కూల్ లో 80మంది విద్యార్థులందరికీ అన్నదాన కార్యక్రమం,పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులు, ఆయాలను సన్మానించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రధానోపాధ్యాయురాలు జ్యోతి మాట్లాడుతూ.మహిళా దినోత్సవం పురస్కరించుకొని అన్నదాన కార్యక్రమం, మా విద్యార్థులకు బిస్కెట్లు, స్వీట్లు పంచడం ఆనందముగా వుందన్నారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు మరెన్నో ఉమెన్స్ హెల్పింగ్ హాండ్స్ ఆధ్వర్యంలో సభ్యులు కలిసి నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్నేహ సొసైటీ కార్యదర్శి డాక్టర్ సూరి సిద్దయ్య, ప్రిన్సిపల్ ఎస్. జ్యోతి, ఉమెన్స్ హెల్పింగ్ హాండ్స్ సభ్యులు మహిళా ఉపాధ్యాయినులు సి. హెచ్. వరలక్ష్మి, సుచరిత, సునీత, సుజని, ప్రయాగ, ధనలక్ష్మి పాల్గొన్నారు.

## ఇందూరు పాఠశాలలో ఘనంగా మహిళ దినోత్సవం..

టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

ఐరోపా,ఉత్తర అమెరికా ఖండాలలో 20వ శతాబ్దంలో జరిగిన కార్మికుల ఉద్యమాల ఫలితంగా రష్యన్ నాయకుడు లెనిన్ మార్చ్ 8 వ తేదీన అంతర్జాతీయ మహిళాదినోత్సవాన్ని ప్రకటించారని ఇందూర్ హైస్కూల్ కరస్పాండెంట్ కొడాలి కిశోర్ అన్నారు. శనివారం బోధన్ పట్టణం ఆచన్ పల్లి లో గల ఇందూర్ పాఠశాలలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గతంలో మహిళలు అనేక విధాలుగా అణిచివేతలకు గురైనా నేటి ఆధునిక ప్రపంచంలో వారు అనేక రంగాలలో విశేషంగా రాణిస్తున్నారని వివరించారు. ఆధునిక సాంకేతిక తోడ్పాటుతో పురుషులకు పోటీగా సమాన స్థాయిలో ప్రతిభాపాటవాలు కనబరుస్తున్నారని పేర్కొన్నారు.ఈ కార్య క్రమంలో వలహిళా ఉపాధ్యాయినులు పాల్గొని ఆటపాటలతో సంతోషంగా గడిపారు. తమ దైనందిన జీవితంలో నిత్యం గడిపే తరగతి గదులను, ఇంటి వాతావరణాన్ని మైమరచే విధంగా ఆటలు, డ్యాన్సులు, పద్యాలు, పాటలు తదితర అంశాలతో కొద్ది గంటలు కేరింతలు కొడుతూ ఉల్లాసంగా గడిపారు.ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ కొడాలి కిశోర్, ప్రధానో పాధ్యాయులు రామారావు, ఉపాధ్యాయునులను శాలువాలతో సత్కరించి బహుమతులను అందించారూ.ఈ కార్యక్రమంలో పాఠశాల అడ్మినిస్ట్రేటివ్ ఇంచార్జ్ స్వాతి పాల్గొన్నారు.



# జర్నలిజంలో మహిళలు రాణించడం గర్వకారణం

### జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రాజశ్రీ

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



పురుషులతో సమానంగా అన్ని రంగాల్లో రాణిస్తున్న మహిళలు జర్నలిజంలో కూడా తమ పాత్రను సమర్థవంతంగా నిర్వ హించడం గర్వకారణం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని రాజశ్రీ అన్నారు.అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్క రించుకొని నిజామాబాద్ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన కార్య క్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సంద ర్భంగా మాట్లాడుతూ సమాజంలో పురుషులతో సమా నంగా మహిళలు అన్ని రంగాల్లో దూసుకుపోతున్నారు అన్నారు. జర్నలిజం వృత్తిలో కూడా మహిళలు రాణిస్తూ ప్రజలకు ప్రభుత్వాలకు మధ్య వారదులుగా సమాజ స్థాపనకు తోడ్పడు తున్నారు. వృత్తితో పాటు వారి ఆరోగ్య విషయంలో కూడా శ్రద్ధ వహించుకోవాలని, సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటే కుటుంబం కూడా సక్రమంగా ఉంటుందన్నారు. మహిళా జర్నలిస్టులకు అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుతూ శాలువా, పూలమాలలతో సన్మానించారు. విశిష్ట అతిథిగా హాజరైన మహిళా పోలీస్ స్టేషన్ సిఐ శ్రీలత మాట్లాడుతూ మహిళలు ఎక్కడైతే పూజింపబడతారో అక్కడ అభివృద్ధి కూడా సాధ్యమవుతుందని అన్నారు. నిజామాబాద్ ప్రెస్ క్లబ్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు అంతడుపుల రామకృష్ణ, భైర శేఖర్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో కోశాధికారి సందీప్, సీనియర్ జర్నలిస్టులు, బిజెపి మాజీ ఫ్లోర్ లీడర్ స్రవంతి రెడ్డి, మహిళా జర్నలిస్టులు, ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు పాల్గొన్నారు.

## బాల సధన్ లో బార్ అసోసియేషన్ అధ్యక్షుని పుట్టినరోజు కార్యక్రమం



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

నిజామాబాద్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు మల్లెపూల జగన్మోహన్ గౌడ్ జన్మదిన సందర్భంగా నగరంలోని బాల సదన్ లో బాలికల మధ్యన జన్మదిన కార్యక్రమం జరిగింది. ముఖ్య అతిథిగా విచ్చేసిన లీగల్ హెడ్ చీఫ్ రాజ్ కుమార్ సుబేదార్ మాట్లాడుతూ సౌమ్యుడు,మృదు స్వభవి అయినా జగన్ అందర్నీ కలుపుకోబోతూ ఈరోజు న్యాయవాద అధ్యక్షుడిగా బాధ్యతలు నిర్వహించడం, వారి జన్మదిన సందర్భంగా పిల్లల మధ్య జరుపుకోవడం శుభ పరిణామం అని అన్నారు. విద్యార్థులు కూడా భవిష్యత్తులో మంచి స్థాయిలో రాణించాలని తెలిపారు.అనంతరం ఆయన శుభాకాంక్షలు తెలియజేస్తూ విద్యార్థులకు పండ్లు, బిస్కెట్లు పంపిణీ చేశారు. అనంతరం బార్ అసోసియేషన్ లో న్యాయవాదులు శాలువాలు కప్పి పుష్పగుచ్చం అందచేసి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో జగన్మోహన్ గౌడ్,వసంతరావు, విగ్నేష్, లక్ష్మణ్, పిల్లి శ్రీకాంత్, సుజిత్,నాగ సురేష్, ప్రకాష్,యునిస్ ఖాన్, గోవర్ధన్, జైపాల్, అయ్యూబ్, సంతోష్ పాల్గొన్నారు.

## బాలల సంరక్షణపై ప్రత్యేక దృష్టి

### జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-



జిల్లాలో బాలల సంరక్షణ దిశగా ప్రత్యేక దృష్టి సారించి అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకోవడం జరుగు తుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. శనివారం జిల్లాలోని నస్పూర్ మండల కేంద్రంలో బాల సదనం భవ నం నిర్మా ణానికి డిసిపి ఏ భా స్కర్, మంచిర్యాల నియోజక వర్గ శాసన సభ్యులు కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు, జిల్లా సంక్షేమ శాఖ అధికారి రౌఫ్ ఖన్ లతో కలిసి శంఖుస్థాపన చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, బాలల సంరక్షణ దిశగా తీసుకుంటున్న చర్యలలో భాగంగా 1 కోటి 34 లక్షల రూపాయల మిషన్ వాత్సల్య నిధులతో నూతన బాల సదనం భవన నిర్మాణానికి శంఖుస్థాపన చేయడం జరిగిందని తెలిపారు. ప్రభుత్వం మహిళలు, పిల్లల సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తుందని, ఇందులో భాగంగా బాల సదనం ఏర్పాటుకు చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, బాలలు పాల్గొన్నారు.

## మహిళలందరికీ అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు

### నగర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు రేవతి, మాజీ ఎమ్మెల్సీ ఆకుల లలిత




టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నగర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు రేవతి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి అంతర్జాతీయ మహిళా దినోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నగర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు రేవతి మాట్లాడుతూ జిల్లా, నగర మహిళా సోదరీమణులకు అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రతి రంగంలో మహిళలకు సమాన న్యాయం కల్పించినప్పుడే దేశం అభివృద్ధిలో ముందుకు వెళుతుందని, కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు ఎంతో ఉన్నతమైన స్థానం కల్పించిందని మహిళల కొరకు రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఎన్నో పథకాలు అమలు చేశారని తెలిపారు. మన దేశంలో మహిళలకు ఎంతో గొప్ప ప్రాధాన్యత వుందని, మహిళలు ముందుకు వచ్చి ప్రతి రంగంలో తమ సత్తా చూపాలని ఆమె అన్నారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్సీ ఆకుల లలిత మాట్లాడుతూ మహిళలు ప్రతిరంగంలో ముందుకు వెళ్తున్నారని కాంగ్రెస్ పార్టీ మహిళలకు ఇచ్చిన స్వేచ్ఛ ప్రాధాన్యత వల్లనే ఈరోజు మహిళలకు గుర్తింపు లభించిందని, ప్రతి రంగంలో మహిళలకు స్థానం కల్పించిన ఘనత కాంగ్రెస్ పార్టీది అని, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే మహిళల కొరకు ఉచిత బస్సు సౌకర్యం అందించడం జరిగిందని, 500 రూపాయలకే వంటగ్యాస్ సిలిండర్ అందిస్తున్నారని ఆమె అన్నారు.మహిళలు తమలోని భయాన్ని వదిలి సమాజంలోకి వచ్చి ప్రతి రంగంలో తమ ఆలోచనలను ముందుంచినప్పుడే దేశ అభివృద్ధి అనేది జరుగుతుందని ఈ సందర్భంగా మహిళా సోదరీమణులకు అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మహిళా కాంగ్రెస్ నాయకులు పోల ఉష,ఆశాబీ, గాజుల సుజాత, మలైకా బేగం,విజయ రాణి,అపర్ణ,మీనా పాల్గొన్నారు.

## తప్పు నిర్ధారణ అయితే క్రమశిక్షణ చర్యలు

### జిల్లా అల్పసంఖ్యాక వర్గాల సంక్షేమ శాఖ అధికారి నీరటి రాజేశ్వరి

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

జిల్లా కేంద్రంలోని గిరిజన రెసిడెన్షియల్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు నైతం శ్రీనివాస్, పిడి ధనలక్ష్మి లకు సంబంధించి లైంగిక వేధింపుల కేసులో తప్పు నిర్ధారణ అయితే క్రమశిక్షణ చర్యలు తీసుకోవడం జరుగుతుందని లోకల్ కంప్లయింట్ కమిటీ సభ్యురాలు, జిల్లా అల్పసంఖ్యాక వర్గాల సంక్షేమ శాఖ అధికారి నీరటి రాజేశ్వరి శనివారం ప్రకటనలో తెలిపారు. ఈ కేసు పరిష్కారం కొరకు జిల్లా కలెక్టర్ ఆదేశాల ప్రకారం లోకల్ కంప్లయింట్ కమిటీ ఏర్పాటు చేయడం జరిగిందని, లైంగిక వేధింపులకు సంబంధించి కమిటీ పరిధిలో ఫిర్యాదులను తీసుకొని, పరిష్కరించడం జరుగుతుందని తెలిపారు. నైతం శ్రీనివాస్, ధనలక్ష్మి కి సంబంధించిన కేసులో లోకల్ కంప్లయింట్ కమిటీ ప్రతినిధులు వారు పని చేస్తున్న ప్రదేశాలలో ప్రాథమిక విచారణ చేపట్టడం జరిగిందని, విచారణలో నమోదు చేసిన వివరాలను సమగ్రంగా పరిశీలించి, తుది చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు

since 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
ఆదివారం,
09-03-2025



# మహిళా దినోత్సవాన్ని శ్రామిక దినోత్సవంగా పరిగణించేవారు





## ఇన్నర్ వీల్ 315 డిస్ట్రిక్ట్ చైర్మన్ ప్రేమలత

## రోటరీ క్లబ్ ఆఫ్ నిజామాబాద్ ఆధ్వర్యంలో ఘనంగా

## అంతర్జాతీయ మహిళా దినోత్సవ సంబరాలు

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక బర్కత్పురాలో గల రోటరీ కార్యాలయంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ సంబరాలను ఘనంగా జరుపుకున్నారు. రోటరీ క్లబ్ ఆఫ్ నిజామాబాద్ అధ్యక్షుడు బిరెల్లి విజయరావు అధ్యక్షతన జరిగినఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఇన్నర్ వీల్ డిస్ట్రిక్ట్ 315 చైర్మన్ ప్రేమలత హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అంతర్జాతీయ మహిళా దినోత్సవం ప్రతీ సంవత్సరం మార్చి 8న జరుపుతారని, ఈ దినోత్సవాన్ని మొదట అంతర్జాతీయ మహిళా శ్రామిక దినోత్సవంగా పిలిచేవారన్నారు. వివిధ ప్రాంతాలలో ఈ ఆచరణ మహిళలకు గౌరవం, గుర్తింపు నిస్తోందని, ప్రేమల గురించిన సాధారణ ఉత్సవం నుంచి మహిళల ఆర్థిక, రాజకీయ, సామాజిక సాధనల ఉత్సవంగా వుంటుందన్నారు. సామ్యవాద రాజకీయ ఘటనగా ప్రారంభమై, వివిధ దేశాల్లో, ముఖ్యంగా తూర్పు ఐరోపా, రష్యా, పూర్వ సొవియట్ సమూహపు దేశాల సంస్కృతుల్లో భాగమైందని ఆమె వివరించారు. ఇంకొన్ని ప్రాంతాలలో ఐక్యరాజ్యసమితి ఉద్దేశించిన విధంగా రాజకీయ, మానవీయ హక్కులు బలంగా ఉండి ప్రపంచవ్యాప్తంగా మహిళల రాజకీయ, సామాజికహక్కుల పోరాటంపై జాగృతి పెంచే విధంగా జరుపుతారని తెలిపారు. ఇందులో భాగంగా నగరంలోని ప్రముఖ విద్య వేత్త రోటరీ క్లబ్ సభ్యులు ఎన్. ప్రసన్న కుమారి, ప్రముఖ స్త్రీ వైద్య నిపుణురాలు, రోటరీ సభ్యులు డాక్టర్ జి. పద్మిని రెడ్డి, ప్రముఖ సోషల్ యాక్టివిస్ట్ కల్పనా ఠాకూర్, ప్రముఖ ఫోక్ సింగర్ సీత (హెూంగార్డ్) ఘనంగా మెమెంటో శాలువలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ ఆఫ్ నిజామాబాద్ సభ్యులు బాస ప్రకాష్, శ్రీకాంత్ జవర్, భరత్ పటేల్, హరి ప్రసాద్, యం. వి. ప్రసన్న, వేద్ ప్రకాష్ మిట్టల్, రామకృష్ణ, ఆకుల అశోక్, జ్ఞాన ప్రకాష్, పవన్ పాండే, శ్రీరామ్ సోనీ, జుగల్ సోనీ, శ్రీనివాసరావు, బాబురావు, రామ్మోహన్ రావు, జితేంద్ర మాలాని, గణేష్ పాల్గొన్నారు.

# మహిళా రక్షణ లేక విద్యార్థినీల రక్షణకు కఠిన చట్టాలు అమలు కావాలి





## జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి మాజీ సూపరింటెండెంట్ డాక్టర్ ప్రతిమరాజ్

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

మహిళా రక్షణ లేక విద్యార్థినీల రక్షణ కోసం కఠిన చట్టాలు అమలు కావాలని జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి మాజీ సూపర్డెంట్ డాక్టర్ ప్రతిమ రాజ్ అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆల్ ఇండియా స్టూడెంట్ అసోసియేషన్ గా నిజామాబాద్ జిల్లా ప్రెస్ క్లబ్ లో సెమినార్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి జ్వాలా మహిళ నారీమణులను కొందరిని ఆహ్వానించారు. అందులో నిజామాబాద్ జిల్లా ప్రభుత్వాసుపత్రి మాజీ సూపర్డెంట్ డాక్టర్ ప్రతిమరాజ్, తమకు విద్యాబుద్ధులు బోధించిన ప్రభుత్వ పాఠశాల హెచ్ఎం వీరలక్ష్మి, సీతాదేవి, కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్, మహిళలకు రక్షణకు సంబంధించి కరాటే శిక్షణ ఇస్తున్న మాస్టర్ ని ఆహ్వానించారు. వారు మహిళల పై జరుగుతున్న దాడులు, అదేవిధంగా మహిళల విద్యార్థినుల ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని సమాజంలో అంతా త్వరగా ఎవరిని నమ్మి మోసపోవద్దని, కష్టాల్ని ఇష్టాలు చేసుకొని సమయపాలన పాటించి చదువును కొనసాగించినట్లయితే అనుకున్న లక్ష్యాన్ని చేకూరుతారని వారు సందేశాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నిజామాబాద్ జిల్లా కమిటీ గర్ల్స్ అధ్యక్షురాలు మేఘన, సహాయ కార్యదర్శి అప్పు, ఉపాధ్యక్షురాలు వల్లి, కోశాధికారి ప్రవళిక, నాయకులు, 70 మంది విద్యార్థులు పాల్గొన్నారు.

# శ్రీహర్ష డిగ్రీ కళాశాలలో మహిళా దినోత్సవ వేడుకలు

## ముఖ్యఅతిథిగా షీ టీం ఎస్ఐ హేమ



టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

జిల్లా కేంద్రమైన మంచిర్యాల శ్రీహర్ష డిగ్రీ కళాశాలలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన మంచిర్యాల షీటీం ఎస్ఐ హేమ మాట్లాడుతూ, ప్రస్తుత రోజుల్లో మహిళపై జరుగుతున్న దాడులపై ప్రతి ఒక్కరు జాగ్రత్తగా నడుచుకోవాలని సూచించారు. మొబైల్ వాడకం ఎక్కువగా వినియోగిస్తున్న తరుణంలో అనవసర వెబ్ సైట్ లను ఉపయోగించకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. ఈ పోటీ ప్రపంచంలో అన్ని రంగాలలో రాణిస్తూ తమకంటూ ఒక ప్రత్యేక గుర్తింపును పొందాలన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ అనిత, అధ్యాపకురాలు మానస మాట్లాడుతూ, సైబర్ నెరగాళ్ళ ఉచ్చులో పడకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని, కళాశాలలో చదువుతున్న విద్యార్థినులకు అన్ని విధాలుగా సహాయ సహకారాలను కళాశాల కరెస్పాండెంట్ పల్లె భూమేష్ అందిస్తారని తెలియజేశారు. అనంతరం అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ విద్యార్థినులకు కళాశాల ఆధ్వర్యంలో పలు విభాగాల్లో పోటీలను నిర్వహించి గెలుపొందిన వారికి ప్రోత్సాహక బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో మహిళా కానిస్టేబుల్ జ్యోతి, అధ్యాపకులు శ్రావణి, ఫహీమ, సానియా విద్యార్థినులు పాల్గొన్నారు.

# స్నేహ సొసైటీ కి విరాళంగా నిత్యవసర సరుకులు అందజేత



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

స్థానిక మారుతి నగర్ లోని స్నేహ సొసైటీ ఫర్ రూరల్ రీకన్స్ట్రక్షన్ వారి దివ్యాంగుల పాఠశాలలో సంకట విమోచన హనుమాన్ మందిర్ వినాయక నగర్ సభ్యులు దివ్యాంగుల కొరకు రెండు క్వింటాళ్ల బియ్యం, 30 కిలోల పప్పు, 8 కిలోల చింతపండు విరాళంగా అందించారు. ఈ సందర్భంగా స్నేహ సొసైటీ కార్యదర్శి డాక్టర్ సూరి సిద్దయ్య వారికి సహకరించిన సంకట విమోచన హనుమాన్ మందిర్ బృందానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంకట విమోచన హనుమాన్ మందిర్ సభ్యులు కె. రామనారాయణ, ఏ. జగదయ్యా, కుందెన తులసి దాసు, మచ్చ రామచందర్, స్నేహ సొసైటీ కార్యదర్శి సిద్ధయ్య అందుల ప్రత్యేక పాఠశాల ప్రిన్సిపల్ జ్యోతి, మానసిక దివ్యాంగుల పాఠశాల ప్రిన్సిపల్ రాజేశ్వరి, దివ్యాంగ బాలలు, సిబ్బంది పాల్గొన్నారు.

# మహిళలను ప్రోత్సహించడంలో సింగరేణి ముందు



## సింగరేణి ఏరియా జిఎం జి దేవేందర్

## సింగరేణి ఆధ్వర్యంలో ఘనంగా మహిళ దినోత్సవ వేడుకలు

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

మహిళను ప్రోత్సహించడంలో సింగరేణి సంస్థ ఎప్పుడు ముందుంటుందని సింగరేణి ఏరియా జిఎం జి దేవేందర్ తెలిపారు. పట్టణంలోని సీఈఆర్ క్లబ్ లో శనివారం సింగరేణి ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను ఏరియా సేవా అధ్యక్షులు జి స్వరూప రాణి దేవేందర్ పర్యవేక్షణలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏరియా జిఎం జి దేవేందర్, విశిష్ట అతిథిగా జడ్పీహెచ్ఎస్ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పద్మజ, గౌరవ అతిథులుగా సింగరేణి రామకృష్ణాపూర్ ఏరియా ఆసుపత్రి మెడికల్ సూపరింటెండెంట్ జయవాణి, సిఎంఓఏఐ ఏరియా అధ్యక్షుడు రమేష్ లు హాజరయ్యారు. ముందుగా జ్యోతి ప్రజ్వల చేసి, కేక్ కట్ చేసి, వేడుకలు ప్రారంభించారు. అనంతరం అతిధులు మాట్లాడుతూ, స్త్రీలు ఎక్కడైతే గౌరవించబడతారో అక్కడ దేవతలు పూజలందుకుంటారని, ఎక్కడ స్త్రీలు అగౌరవించబడతారో అక్కడ ఎంత గొప్ప సత్కార్యాలైన ఫలించవని మన సంస్కృతి తెలుపుతుందని తెలిపారు. నేటి సమాజంలో మహిళల పట్ల వివక్షను ఎదుర్కోవాలంటే మహిళలు తమ తమ రంగాల్లో రాణించేందుకు కృషి చేయాలని సూచించారు. సింగరేణి సంస్థ సింగరేణి ఉద్యోగుల భార్యాపిల్లలకే కాకుండా చుట్టుపక్కల గ్రామాల మహిళలకు ఉచితంగా టైలరింగ్, బ్యూటిషన్, మగ్గం వర్క్, ఫ్యాషన్ డిజైనింగ్, డ్రైవింగ్, కంప్యూటర్ వంటి వృత్తి శిక్షణా తరగతులు అందించి, ప్రోత్సహించడం జరుగుతుందని తెలిపారు. ఈసందర్భంగా నిర్వహించిన మహిళలకు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు వీక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. అనంతరం మహిళా దినోత్సవ సందర్భంగా నిర్వహించిన ఆటల పోటీలో గెలుపొందిన మహిళలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి బ్రాంచ్ జాయింట్ కార్యదర్శి కంది శ్రీనివాస్, ఏరియా పర్సనల్ మేనేజర్ ఎస్ శ్యాంసుందర్, డివైపిఎం ఎండి ఆసిఫ్, సంక్షేమాధికారులు సందీప్, రవికుమార్, రవళి, పర్సనల్ విభాగ కార్యాలయ సూపరింటెండెంట్ రాజలింగు, మహిళలు, మహిళ ఉద్యోగినిలు, లేడీస్ క్లబ్ సభ్యులు, సేవా సభ్యులు, ఫ్యాకల్టీ లు పాల్గొన్నారు.

# కపిల మహిళ సొసైటీ అధ్యక్షురాలు గోపికకు ఘన సన్మానం



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని నిజామాబాద్ నగరంలోని కపిల మహిళా సొసైటీ అధ్యక్షురాలు టీ. గోపికను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా నిజామాబాద్ నగరంలోని సుభాష్ నగర్ లో గల సొసైటీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో శిక్షణ పొందిన మహిళలు ఆమెను కృతజ్ఞత పూర్వకంగా సన్మానించారు. ఈ సందర్భంగా గోపిక మాట్లాడుతూ గత 30 సంవత్సరాలుగా ఎందరో మహిళలకు కుట్టు శిక్షణను ఇస్తూ వారిని ఆర్థికంగా, ఉపాధి అవకాశాలు పొందేందుకు తనకు లభించిన అవకాశం పట్ల కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సభ్యులు కళావతి, రాధా, మాధవి, సుష్మ, రచన, ఆదిలక్ష్మి, సునీత, చంద్రిక, భారతి, సుజాత, స్నేహ తదితరులు పాల్గొన్నారు.

# బీడీ పరిశ్రమలో పనిచేసే కార్మికులకు పెరిగిన కరువు భత్యంను వెంటనే అమలు చేయాలి

## టీయూసీఐ జిల్లా ఉపాధ్యక్షులు బి.మల్లేష్...



టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

బీడీ కార్మికులకు "వెయ్యి బీడీలకు "పెరిగిన కరువు భత్యం ను వెంటనే అమలు చేయాలని తెలంగాణ ప్రగతిశీల బీడీ వర్కర్స్ యూనియన్ టియుసిఐ జిల్లా ఉపాధ్యక్షులు బి.మల్లేష్ డిమాండ్ చేశారు.శనివారం ఎడపల్లి మండల కేంద్రంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ...వినిమయ ధరల సూచి ప్రకారం పెరిగిన కరువు భత్యం ఏప్రిల్ 1 నుండి బీడీ యాజ మాన్యాలు,కార్మికులకు చెల్లించాల్సి ఉంటుందని బి. మల్లేష్ తెలిపారు. గత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లోని బీడీ పరిశ్రమలో పనిచేయు కార్మికుల అందరిని యూనియన్ సంఘటిత పరచి పోరాడిన ఫలితంగా కరువు భత్యం విడిఎ అగ్రిమెంట్,1994 సంవత్సరం లో సాధించుకొన్నామని గుర్తు చేశారు.ఆ అగ్రిమెంట్ ప్రకారం బీడీ కార్మికులకు ఈ పెరిగిన కరువు భత్యం ప్రకారం బీడీ పరిశ్రమలో పనిచేసే ప్యాకర్లు, నెలసరి ఉద్యోగులకు ,పెరిగిన కరువు భత్యంను తెలంగాణ రాష్ట్రములోని బీడీ యాజమాన్యం బీడీ కార్మికులకు ఏప్రిల్ 1 నుండి వెంటనే చెల్లించాలని,ఏ కంపెనీ వారైనా చెల్లించినట్లయితే తమ యూనియన్ కు తెలపాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో దాసరి సౌభాగ్య, పెరుగు లావణ్య, పి కీర్తనా, పల్లికొండ ఉమా, షరీఫా, జి పోసాని, తదితరులు పాల్గొన్నారు.

# భారత రాష్ట్ర సమితి పార్టీ కార్యాలయంలో మహిళా దినోత్సవం

## ముఖ్య అతిథిగా హాజరైన మాజీ మేయర్ దండు నీతూ కిరణ్



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని భారత రాష్ట్ర సమితి పార్టీ జిల్లా కార్యాలయంలో మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.మాజీ నగర మేయర్ దండు నీతూ కిరణ్, నగర అధ్యక్షురాలు గంగమణి తదితరులు కలిసి సంయుక్తంగా పార్టీ జిల్లా మహిళలు కలిసి ముందుగా తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాల వేసి, కేక్ కట్ చేసి, శాలువాతో ఒకరినొకరు సత్కరించుకుని మిఠాయిలు పంచుకుని సంబరాలు జరుపుకున్నారు. అనంతరం దండు నీతూ కిరణ్ మాట్లాడుతూ.. పార్టీ హయాంలో మహిళల సంరక్షణకు వారి సంక్షేమాలపై జరిగిన అభివృద్ధిని గుర్తుచేసుకుని ప్రస్తుత ఈ కాంగ్రెస్, బిజెపి ప్రభుత్వంలో మహిళలపై, చిన్నారులపై జరుగుతున్న అఘాయిత్యాలను, అన్యాయాలను ఆపడానికి ఈ ప్రభుత్వాలు ప్రయత్నం చేయాలని, మహిళల క్రైమ్ లను తగ్గించే విధంగా తగు చట్టాలను తీసుకువచ్చి అమలుపరుచాలని కోరారు. మరీ ముఖ్యంగా ఈ అంతర్జాతీయ మహిళా దినోత్సవం రోజే కాకుండా ప్రతీరోజూ మమ్ములను, మా మహిళా శక్తిని గుర్తుచేసుకోవాలని, యావత్ భారతదేశానికి మా ఈ సందేశాన్ని ఇస్తూ మరోసారి ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతీ మహిళలకు, అనివార్య కారణాల వలన పాల్గొనకపోయిన వారందరికీ అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టౌన్ మహిళా ప్రెసిడెంట్ జుంబరాతి గంగామణి, ఉపాధ్యక్షురాలు పంచ రెడ్డి అనిత, మాజీ కార్పొరేటర్ సిర్ప సువర్ణ, బి. కౌసల్య, కార్మిక అధ్యక్షురాలు విజయలక్ష్మి, అనిత, శోభ, లక్ష్మి యాదవ్, బుచ్చమ్మ, ప్రమీల, రేఖ, అమ్మాజీ, డాక్టర్ తదితరులు పాల్గొన్నారు.

# ఠాణాకలాన్ లో యువకుని ఆత్మహత్య...

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి



కుటుంబ కలహాలతో బావిలో దూకి ఓయువకుడు ఆత్మహత్యకు పాల్పడిన ఘటన ఎడపల్లి మండలంలోని ఠాణాకలాన్ గ్రామంలో చోటు చేసుకొంది.వివరాలిలా ఉన్నాయి.మండలంలోని ఠాణాకలాన్ గ్రామానికి చెందిన సురేష్(24) అనే యువకుడు శుక్రవారం గ్రామ శివారులోని బావిలో దూకి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. శనివారం ఉదయం మృతదేహం నీటిపై తేలి ఉండడంతో స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. ఘటన స్థలానికి చేరుకొన్న పోలీసులు మృతదేహాన్ని బయటకు తీసి పోస్టుమార్టం నిమిత్తం బోధన్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కుటుంబ కలహాలతోనే బావిలో దూకి సురేష్ ఆత్మహత్యకు పడ్డట్టు గ్రామస్తులు తెలిపారు. మృతునికి భార్య ఇద్దరు పిల్లలు ఉన్నారు.మృతుని తల్లి విజయ పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.



since 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
ఆదివారం,
09-03-2025
5

## జనగణనతో ముడిపెట్టకుండా మహిళా రిజర్వేషన్ చట్టాన్ని అమలు చేయాలి

**మహిళా చట్టం అమలు చేయకపోవడంతో రాజకీయంగా నష్టపోయితున్న మహిళలు**

**కాంగ్రెస్ పార్టీ మహిళలకు ఇచ్చిన హామీలు అమలు చేయాల్సిందే**

**మహిళలకు నెలకు రూ.2500లు ఇచ్చే వరకు కాంగ్రెస్ ను వెంటాడుతాం**

**బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత**

**తెలంగాణ భవన్ లో మహిళా దినోత్సవ వేడుకల్లో ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత**





టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ జిల్లా ప్రతినిధి

జనగణనతో ముడిపెట్టకుండా మహిళా రిజర్వేషన్ చట్టాన్ని అమలు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత డిమాండ్ చేశారు. 2023లో పార్లమెంటు ఆమోదించినప్పటికీ మహిళా రిజర్వేషన్ చట్టాన్ని జనగణనతో ముడిపెట్టి కేంద్రం ఇప్పటికీ అమలు చేయడం లేదని, దాంతో దేశ వ్యాప్తంగా మహిళలు రాజకీయంగా తీవ్రంగా నష్ట పోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. చట్టసభల్లో మహిళలకు రిజర్వేషన్లు అమల్లో లేనందువల్ల ఇటీవల ఎన్నికలు జరిగిన మహారాష్ట్ర, ఢిల్లీ, హర్యాన వంటి రాష్ట్రాల్లో ఎమ్మెల్యేలుగా కాలేకపోయారని, త్వరగా జనగణన చేస్తే రాబోయే బిహార్, తమిళనాడు వంటి రాష్ట్రాల్లో మరింత మంది మహిళలు ఎమ్మెల్యేలవుతారని అబి . ప్రాయపడ్డారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ భవన్ లో జరిగిన వేడుకలకు ఆ పార్టీ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ మహిళా నాయకులు, కార్యకర్తలతో కలిసి కేక్ కట్ చేసి ఉత్సవాలు జరుపుకున్నారు. ఈ సంవర్భంగా ఎమ్మెల్సీ కవిత మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో మహిళలకు ఇచ్చిన ప్రతీ హామీని అమలు చేయాలని డిమాండ్ చేశారు. ముఖ్యంగా ప్రతి మహిళకు రూ.2500లు ఇస్తామన్న హామీని అమలు చేసే వరకు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని వెంటాడుతామని హెచ్చరించారు. మహిళలను కోటీశ్వరులను చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటనలను స్వాగతిస్తున్నామని, అయితే మహిళలను ఎలా కోటీశ్వరులను చేస్తారో నిర్దిష్టమైన ప్రణాళికను ప్రభుత్వం ప్రజల ముందు పెట్టాలని డిమాండ్ చేశారు. మహిళా సంఘాల ద్వారా అద్దెకు తీసుకుంటున్న బస్సులకు ఆర్టీసీ సకాలంలో కిరాయి చెల్లిస్తుందా లేదా స్పష్టత ఇవ్వాలి, అంగన్ వాడీ, ఆశా వర్కర్లకు రాష్ట్ర ప్రభుత్వం జీతాలు పెంచకపోవడం సరికాదని, తక్షణమే వారికి జీతాలను పెంచాలని సూచించారు. బీఆర్ఎస్ పార్టీ హయాంలో కేసీఆర్ మహిళా కేంద్రీకృత పాలన చేశారని, మహిళల కోసం కేసీఆర్ అనేక పథకాలు, కార్యక్రమాలు చేపట్టారని గుర్తు చేశారు. కేసీఆర్ పెట్టిన పథకాలను తీసేసే కర్కోటక ప్రభుత్వం రాష్ట్రంలో ఉందని ధ్వజమెత్తారు. కేరళ ప్రభుత్వ పాఠ్య పుస్తకాల్లో మహిళా, పురుషుల సమానత్వపు బొమ్మలు ప్రచురిస్తున్నారని, అలాంటి చర్యలు తెలంగాణలో కూడా రావాల్సి ఉందని అభిప్రాయపడ్డారు. కాగా, సమాజం ఎదుగుదలలో మహిళల పాత్ర గణనీయమని ఎమ్మెల్సీ కవిత స్పష్టం చేశారు. ప్రపంచ వ్యాప్తంగా మహిళలకు సమాన హక్కులు, గౌరవం, నిర్ణయాధికారం రావాల్సి ఉందని, అప్పుడే మహిళా సాధికారత సాధ్యమవుతుందని అభిప్రాయపడ్డారు. చిట్యాల ఐలమ్మ, రాణి రుద్రమాదేవి వంటి వీర మహిళలు తెలంగాణ గడ్డపై పుట్టడం మనకు గర్వకారణమని అన్నారు. మహిళలకు కులమతాలు లేవని, మహిళలది ఒకే కులమని, మహిళలు ఐక్యంగా ఉండి హక్కులను సాధించుకోవాలని తెలిపారు. ఇండ్లల్లో మహిళలు ద్వితియ శ్రేణి పౌరులుగా ఉంటున్నారన్న వాదన వీగిపోవాలని చెప్పారు. అమెరికా 40 శాతం మహిళలు ఉద్యోగాలు చేస్తుంటే భారత్ లో మాత్రం అది 17 శాతంగానే ఉందని, దేశంలో 50 శాతం మహిళలు ఉద్యగాలు చేస్తే దేశ జీడీపీకి మనం 5 లక్షల కోట్ల ఆదాయం ఇవ్వగలుగుతామని వివరించారు. కానీ మహిళలు ఉద్యోగాలు చేయదగడానికి గల సౌకర్యాలు ఉన్నాయా ? అన్నది ఆలోచించాలని, ముఖ్యంగా పని ప్రదేశంలో టాయిలెట్ వంటి సౌకర్యాలు కల్పించాల్సిన అవసరం ఉందని తెలియజేశారు. భూగర్భ గనులల్లో పనిచేయడం నుంచి అంతరిక్షంలోకి వెళ్లే వరకు మహిళలు ఎదిగారని, అయినప్పటికీ అయినా అనేక అవాంతరాలు ఉన్నాయి... వాటిని అధిగమించాల్సిన అవసరం ఉందని ఎమ్మెల్సీ కవిత అభిప్రాయపడ్డారు.

## అన్ని రంగాలలో రాణిస్తున్న మహిళలు



టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

నేటి సమాజంలో ఆడవాళ్లు ఏ విషయంలో తక్కువ కాదని, మగవారికి సమానంగా వారు అన్ని రంగాల్లో రాణిస్తున్నారని జైపూర్ కేజీబీవీ పాఠశాల ప్రత్యేక అధికారి ఫణిబాల తెలిపారు. పట్టణంలోని లతా సైనిక్, నవోదయ కోచింగ్ పాఠశాలలో నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలకు ఆమె ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ముందుగా అంతర్జాతీయ మహిళ దినోత్సవాన్ని పురస్కరించుకొని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు లతా నాగరాజు ఆద్వర్యంలో ముగ్గులు, ఆటలు పోటీలు నిర్వహించారు. అనంతరం నిర్వహించిన కార్యక్రమంలో జైపూర్ కేజీవిపి ప్రత్యేక అధికారి ఫణిబాల మాట్లాడుతూ, అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను జరుపుకోవడం సంతోషంగా ఉందని, భవిష్యత్తులో ఆడవారు ఇంకా ముందుకు ఎదగాలని ఆకాంక్షించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు లతా నాగరాజు మాట్లాడుతూ, మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహించాలనే సంకల్పంతో లతా అభినవ సేవా కమిటీ అనే చారిటి సంస్థ ను స్థాపించడం జరిగిందని, చారిటీ ద్వారా భవిష్యత్తులో అర్హులైన పేద మహిళలకు పలు సేవా కార్యక్రమాలు అందజేస్తామని తెలిపారు. ఈ సందర్భంగా పేద కుటుంబానికి చెందిన మహిళలకు నిత్యావసర సరుకులు అందించి, శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సాంస్కృత కార్యక్రమాలు వీక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రామిక మహిళా దినోత్సవం




టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

సింగరేణి ఏరియాలోని కాసీపేట 1 గని పై శనివారం అంతర్జాతీయ శ్రామిక మహిళా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గనిలో పనిచేస్తున్న మహిళా ఉద్యోగులను గని మేనేజర్ భూశంకరయ్య, గుర్తింపు కార్మిక సంఘం ఏఐటియుసి బ్రాంచ్ కార్యదర్శి దాగం మల్లేష్, పిట్ కార్యదర్శి మీనుగు లక్ష్మీనారాయణ, ఐఎన్టీయూసీ కేంద్ర కమిటీ ప్రచార కార్యదర్శి బన్న లక్ష్మణ్ దాస్, టిబిజికేఎస్ పిట్ కార్యదర్శి బైరి శంకర్, అధికారులు నిఖిల్ వెంకటేశ్ లు ఘనంగా శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా గని మేనేజర్ భూశంకరయ్య మాట్లాడుతూ, మహిళల్లో అవన్నీ రంగాల్లో అభివృద్ధి చెందినప్పుడే సమాజం అభివృద్ధి చెందుతుందని తెలిపారు. మహిళలు విద్యా ద్వారానే మెరుగైన సమాజాన్ని నిర్మించవచ్చునని, అప్పుడే ఆర్థికంగా బలపడతారన్నారు. ఆకాశమే హద్దుగా వెళుతున్న మహిళలు నింగి, నేలను శాసిస్తున్నారని, అవకాశాలను అందిపుచ్చుకొని అన్ని రంగాల్లో రాణిస్తున్నారని తెలిపారు. మహిళలకు పురుషులతో సమాన అవకాశాలు వస్తున్నాయని, వారు అన్ని రంగాల్లో పోటీ పడాలని తెలిపారు. ఉద్యోగ, విద్య, సాంకేతిక రంగాలలో మహిళలు ముందుంటున్నారన్నారు. ఇంటిలో ఉండే మహిళలకు ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో గని డిప్యూటీ మేనేజర్ వెంకటేష్, సంక్షేమ అధికారి మీర్జా, సర్వేయర్ ఖాన్, రామకృష్ణ, నాయకులు సోల్లంకి శ్రీనివాస్, రంజిత్, శ్రీనివాస్, అశోక్, సురేష్, నాగేశ్వరరావు, కృష్ణ, మైఖేల్, లింగయ్య, సతీష్, అబ్దుల్, రఘు రామ్, మహిళా ఉద్యోగులు పాల్గొన్నారు.

# స్త్రీలు అన్ని రంగాల్లో ముందుండాలి

**ఆదిలాబాద్ జిల్లా జాయింట్ కలెక్టర్ శ్యామలాదేవి**

**టీఎన్జీవో ఆధ్వర్యంలో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు**



టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

పురుషులతో సమానంగా అవకాశాలు పొందుతూ, అన్ని రంగాల్లో స్త్రీలు ముందుండాలని ఆదిలాబాద్ జిల్లా జాయింట్ కలెక్టర్ శ్యామలాదేవి తెలిపారు. జిల్లా కేంద్రమైన మంచిర్యాల పట్టణంలోని టిఎన్జీవో భవనంలో శనివారం టీఎన్జీవో జిల్లా అధ్యక్షుడు గడియారం శ్రీహరి ఆధ్వర్యంలో నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలకు ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి మిఠాయిలు పంచిపెట్టి ఘనంగా వేడుకలు నిర్వహించారు. మహిళా దినోత్సవ వేడుకల సందర్భంగా టీఎన్జీవో మహిళా జిల్లా నాయకురాలు కేజియా రాణి, సునీత, పద్మలత ల ఆధ్వర్యంలో జిల్లాలోని మహిళా ఉద్యోగులు ఘనంగా ఆటపాటలతో ఉత్సవంగా వేడుకల్లో పాలుపంచుకున్నారు. అనంతరం టిఎన్జీవో జిల్లా అధ్యక్షుడు గడియారం శ్రీహరి మాట్లాడుతూ, స్త్రీ లేనిదే జననం లేదని, గమనం లేదని, ఈ సృష్టిలో అన్నిటికీ మూలం స్త్రీ నే అని, సమాజంలో స్త్రీలను ప్రతి ఒక్కరు గౌరవించాలన్నారు. ఈ కార్యక్రమంలో టిఎన్జీవో జిల్లా కార్యదర్శి భూముల రామ్మోహన్, కేంద్ర సంఘం కార్యదర్శి పొన్న మల్లయ్య, జిల్లా అసోసియేట్ అధ్యక్షులు శ్రీపతి బాపురావు, కోశాధికారి ఏ సతీష్ కుమార్, ఉపాధ్యక్షులు కేజియా రాణి, శ్రీనివాస్, రామ్ కుమార్, తిరుపతి, అంజయ్య, నరేందర్, సంయుక్త కార్యదర్శులు సునీత, పద్మలత, ప్రభు, రవికిరణ్, పబ్లిసిటీ కార్యదర్శి యూసఫ్, ఆర్గనైజషన్ కార్యదర్శి శ్రావణ్, మంచిర్యాల యూనిట్ అధ్యక్షుడు నాగుల గోపాల్, కార్యదర్శి అజయ్, మందమర్రి యూనిట్ అధ్యక్షుడు సుమన్, బెల్లంపల్లి యూనిట్ అధ్యక్షుడు వెంకటేష్, జిల్లా కార్యవర్గ సభ్యులు పద్మజా, విజయ మోసిన్, కుమార్, సంజీవ్, ప్రణవానంద్ లు పాల్గొన్నారు.

## మహిళలు అన్ని రంగాలలో రాణించాలి

**సమానత్వం, సాధికారత సాధించేలా ముందుకు సాగాలి**

**అంజనీపుత్ర చైర్మన్ గుర్రాల శ్రీధర్, ఎండి పిల్లి రవి**



టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని, సమానత్వం, సాధికారత సాధించేలా ముందుకు సాగాలని జిల్లాలోని ప్రముఖ రియల్ ఎస్టేట్ సంస్థ అయిన అంజనీపుత్ర ఎస్టేట్స్ ప్రైవేట్ లిమిటెడ్ చైర్మన్ గుర్రాల శ్రీధర్, ఎండి పిల్లి రవి లు తెలిపారు. జిల్లా కేంద్రమైన మంచిర్యాల పట్టణంలోని సున్నం బట్టి వాడలో గల అంజనీపుత్ర కార్యాలయంలో శనివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, మహిళలే సృష్టికి మూలమని, ఎక్కడైతే స్త్రీలు గౌరవించబడతారో అక్కడ దేవతలు పూజించబడతారని మన సంస్కృతి తెలిపిందన్నారు. మానవుల మనుగడకు స్త్రీలే ప్రాణమని తెలిపారు. మహిళలందరూ అన్ని రంగాల్లో రాణించాలి ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అంజనీపుత్ర డైరెక్టర్లు, మహిళలు పాల్గొన్నారు.

## రాముని చెరువు వాకర్స్ ఆధ్వర్యంలో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు



టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

జిల్లా కేంద్రమైన మంచిర్యాల పట్టణంలోని రాముని చెరువు వాకర్స్ రీడింగ్ రూమ్ ఆవరణంలో శనివారం వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా మహిళా వాకర్స్ సభ్యులు కేక్ కట్ చేసి, మిఠాయిలు పంచి పెట్టి, మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం పలువురు వాకర్స్ మాట్లాడుతూ, సమాజంలో మహిళలు చేస్తున్న సేవలను కొనియాడారు. పురుషులతో సమానంగా అన్ని రంగాల్లో మహిళలు ముందుకు పోవాలని సూచించారు. అనంతరం 20 మంది వాకర్స్ మహిళలకు శాలువతో ఘనంగా సన్మానించి, పుష్పగుచ్ఛం అందించి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ గౌరవ అధ్యక్షుడు ఆకుల సత్తన్న, అధ్యక్షుడు గజెల్లి వెంకటయ్య, ఉపాధ్యక్షుడు బూర్ల జ్ఞాని, కార్యదర్శి పి రామ్ రెడ్డి, సలహాదారులు, కార్యవర్గ సభ్యులు పీ నరసయ్య, సిహెచ్ రామస్వామి, ఎన్ఆర్ శ్యామ్, ఆర్ మోహన్, మార్కండేయులు, సంగం శ్రీధర్, చంద్రగిరి లక్ష్మణ్, పర్వతాలు యాదవ్, వంగ రామస్వామి, కాటం లక్ష్మణ్, కే సంపత్, గోపన్న, పోచయ్య, అంకం చంద్రయ్య, బిల్ల మల్లయ్య, లాల్ కుమార్, జయరాజ్ లు పాల్గొన్నారు.

## మహిళలకు సరైన భాగస్వామ్యం తప్పనిసరి



టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

మహిళలు అన్ని రంగాల్లోకి ముందుకు రావాలంటే విద్య, ఉద్యోగం, వ్యాపారం, రాజకీయాల్లో సరైన భాగస్వామ్యం తప్పనిసరి అని జిల్లాలోని లక్షెట్టిపేట్ తెలంగాణ సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల విద్యాలయం ప్రిన్సిపల్ కే రమా కళ్యాణి తెలిపారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు పురస్కరించుకొని శనివారం విద్యాలయంలో ఏర్పాటుచేసిన కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా విద్యాలయంలో పనిచేస్తున్న మహిళా ఉద్యోగులను శాలువాతో ఘనంగా సన్మానించి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మహిళా ఉపాధ్యాయుల గొప్పతనాన్ని గురించి, అన్ని రంగాల్లో మహిళలు అవసరాన్ని గురించి వక్తలు ప్రసంగించారు. అనంతరం విద్యాలయం ప్రిన్సిపల్ కే రమా కళ్యాణి మాట్లాడుతూ, 21వ శతాబ్దంలో సైతం ఇప్పటికీ మహిళలు పట్ల అసమానతలు, అణిచివేత కొనసాగితే ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. సమాజంలో మహిళను బలపరిస్తే, ఆమె ఒక కుటుంబాన్ని బలపరుస్తుందని, ఒక కుటుంబం బలంగా ఉంటే సమాజం అభివృద్ధి చెందుతుందనే నినాదంతో అందరం ముందుకు వెళ్ళినప్పుడే సమాజం ఆనందంగా ముందుకు వెళుతుందన్నారు. మహిళలు సైతం వారి కలలు నిజం చేసుకున్నందుకు ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. అనంతరం వివిధ అంశాలలో పోటీలు నిర్వహించి, ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ కే మహేశ్వర రావు, జూనియర్ వైస్ ప్రిన్సిపల్ కే శ్రీలత, సూపరింటెండెంట్ కే రామకృష్ణ, సీనియర్ అసిస్టెంట్ సాయికుమార్, జూనియర్ అసిస్టెంట్ జి రాజయ్య, ఉపాధ్యాయులు వినయ్, శ్రీనివాస్ లు పాల్గొన్నారు.

## మహిళా కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు



టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

పట్టణ మహిళా కాంగ్రెస్ ఆధ్వర్యంలో శనివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి, మిఠాయిలు పంచిపెట్టి, వేడుకలు నిర్వహించారు. అనంతరం పట్టణ మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు గడ్డం రజని మాట్లాడుతూ, హైదరాబాద్లో నిర్వహించనున్న సభలో ఇందిరా మహిళా శక్తి మిషన్ ఆవిష్కరించనున్న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి, చెన్నూరు శాసనసభ్యులు డాక్టర్ గడ్డం వివేక వెంకట్ స్వామికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలను గుర్తించి, వారికి ప్రత్యేకంగా ఉచిత బస్సు సౌకర్యం కల్పించడం ఆనందదాయకమని సంతోషం వ్యక్తం చేశారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా సమాజంలో మహిళల ప్రాముఖ్యతను గుర్తించి, వారికి తగిన అవకాశాలు కల్పించాలని కోరారు. ఈకార్యక్రమంలో మహిళా కాంగ్రెస్ నాయకురాలు గోలేటి లక్ష్మి, కవిత, స్వరూప, మహేశ్వరి, లక్ష్మి, మౌనిక, సరిత, లావణ్య, లక్ష్మీ ప్రసన్న, నిర్మల, రమాదేవి, లలిత భాగ్య లు పాల్గొన్నారు.

## ప్రతిభ పోటీలో జిల్లాస్థాయి అవార్డు అందుకున్న బాన్సువాడ విద్యార్థిని యండమూరి తపస్వి

టైమ్స్ ఆఫ్ వార్తు- బాన్సువాడ



కామారెడ్డి జిల్లా ఉమ్మడి జిల్లాలలో ఈనాడు ఆఫీసులో నిజాంబాద్ లో ఏర్పాటు చేసినటువంటి ఈనాడు ప్రతిభ పోటీలలో బాన్సువాడ పట్టణానికి చెందిన విద్యార్థిని జిల్లా మొదటి బహుమతి అందుకుంది. విద్యార్థి పేరు యండమూరి తపస్విని బాన్సువాడ సీనియర్ జర్నలిస్ట్ యండమూరి వరప్రసాద్ కూతురు కావడంతో పలువురు బాన్సువాడ జర్నలిస్టులో ఆమెకు అభినందనలు శుభాకాంక్షలు తెలియజేశారు. రాష్ట్ర సాయి పోటీలకు ర్యాంక్ అర్హత సంపాదించుకుంది. నిజామాబాద్ ఈనాడు ఆఫీస్ లో ఏర్పాటు చేసినటువంటి ప్రతిభ పోటీల్లో గెలిచిన వాళ్లకు డి ఈ ఓ అశోక్ కుమార్ బహుమతులు అందజేశారు. బాన్సువాడ పట్టణంలోని వాసవి స్కూల్ విద్యార్థిని జిల్లా మొదటి బహుమతి అందుకోవడం జరిగింది. తపస్విని విద్యార్థిని రాష్ట్రస్థాయి పోటీలకు కూడా అర్హత సంపాదించుకుంది.

## రాష్ట్ర మార్కెటింగ్ డైరెక్టర్ సురేందర్ ను సన్మానించిన కాసుల బాలరాజు...

టైమ్స్ ఆఫ్ వార్తు- బాన్సువాడ:



హైదరాబాదులోని రాష్ట్ర మార్కెటింగ్ కార్యాలయంలో రాష్ట్ర మార్కెటింగ్ డైరెక్టర్ సురేందర్ ను శనివారం రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ కార్పొరేషన్ చైర్మన్ కాసుల బాలరాజ్ మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో జనరల్ మేనేజర్ యునుస్, తదితరులు, పాల్గొన్నారు.

టైమ్స్ ఆఫ్ వార్త since: 2007
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
ఆదివారం,
09-03-2025


# బొగ్గు ఉత్పత్తి వ్యయం తగ్గినప్పుడే మరింత సంక్షేమం సాధ్యం

**ఉద్యోగుల పని సంస్కృతి మెరుగు పడాల్సిన అవసరం ఉంది**

**38వ నిర్మాణాత్మక సమావేశంలో సిఎండి ఎన్ బలరామ్**

**సింగరేణి సుస్థిర భవిష్యత్ కు సంపూర్ణ సహకారం**

**నూతన గనుల సాధన, బొగ్గు ధరల తగ్గింపునకు**

**తీసుకునే చర్యలకు పూర్తి మద్దతు**

**గుర్తింపు సంఘం గౌరవ అధ్యక్షులు, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు**



టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

పోటీ మార్కెట్లో నిలదొక్కుకోవాలంటే సింగరేణి బొగ్గు ఉత్పత్తి వ్యయం తగ్గాల్సిన అవసరం ఉందని, అలా జరిగితే ప్రస్తుతం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలను కొనసాగించడంతోపాటు మరిన్ని నూతన పథకాలను ప్రారంభించుకోవడానికి అవకాశం ఉంటుందని సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్ బలరామ్ తెలిపారు. శుక్రవారం హైదరాబాద్ సింగరేణి భవన్ లో గుర్తింపు కార్మిక సంఘం అయిన సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్(ఏఐటియుసి)తో జరిగిన 38వ నిర్మాణాత్మక సమావేశంలో ఆయన మాట్లాడుతూ, సింగరేణి బొగ్గు అమ్మకం ధరలు కోలిండియా ధరల కన్నా, విదేశీ బొగ్గు ధరతో పోల్చితే ఎక్కువగా ఉంటున్నాయని, కనుక మన బొగ్గుకు క్రమంగా డిమాండ్ తగ్గుతోందని, ఇది చాలా ఆందోళనకరమని పేర్కొన్నారు. భూగర్భ గనుల్లో ఉత్పత్తి వ్యయం టన్నుకు 12 నుంచి 16 వేల రూపాయలకు చేరుకుంటుందన్నారు. ఉత్పత్తి ఖర్చు తగ్గించాలంటే ఉద్యోగులు పూర్తి పని గంటలు సద్వినియోగం చేస్తూ, యంత్రాలను పూర్తిగా వినియోగించాలని తెలిపారు. గైర్హాజరీలు చేస్తున్న కార్మికులపై తీసుకునే కఠిన చర్యలకు సహకారం అందించాలని, తద్వారా క్రమశిక్షణను పెంచడం సాధ్యమవుతుందన్నారు. నాణ్యత పెంపుదలకు మరింత కృషి జరగాలని, ఈ అంశాలను సవాళ్లుగా స్వీకరించాలని తెలిపారు. నేడు ప్రపంచం థర్మల్ విద్యుత్ నుండి సోలార్ విద్యుత్తు, ఇతర గ్రీన్ ఎనర్జీ విధానాల వైపు అడుగులు వేస్తోంది కనుక సింగరేణి సైతం తన మనుగడ కోసం సోలార్ విద్యుత్తు, కీలక ఖనిజాల ఉత్పత్తి వంటి వ్యాపార విస్తరణ చర్యలను చేపట్టాల్సి వస్తోందని వివరించారు. కార్మిక సంఘాలు కంపెనీ ఆర్థిక స్థితిగతులు అర్థం చేసుకొని, కార్మికుల్ని చైతన్య పరుస్తూ, కంపెనీ అభివృద్ధికి తోడ్పాటును అందించాలని కోరారు. ఈ సమావేశంలో పాల్గొన్న గుర్తింపు కార్మిక సంఘం సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి) గౌరవ అధ్యక్షుడు, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ, సింగరేణి అభివృద్ధిలో కార్మికులు కీలకపాత్ర పోషిస్తుంటారని, కంపెనీ అభివృద్ధితో పాటు సంక్షేమానికి సైతం సమ ప్రాధాన్యతనిస్తే సింగరేణికి మంచి భవిష్యత్తు ఉంటుందన్నారు. గతంలో సింగరేణి సంస్థను కష్టాల నుండి కాపాడడానికి కార్మికులు ఎన్నో త్యాగాలు చేశారని, ఇప్పుడు సైతం కంపెనీని అగ్రస్థానంలో నిలపడానికి కార్మికులు తమ వంతు కృషి చేస్తారన్నారని తెలిపారు. అయితే కేవలం కంపెనీ ఉత్పత్తిని మాత్రమే దృష్టిలో పెట్టుకోకుండా కార్మిక సంక్షేమానికి సైతం తగిన ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. కార్మికులకు సొంత ఇంటి పథకాన్ని రూపొందించాలని, కాంట్రాక్ట్ కార్మికులకు వేతనాలు పెంచాలని, సింగరేణి ఆధ్వర్యంలో సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిని నిర్మించాలని కోరారు. ఈసందర్భంగా గుర్తింపు కార్మిక సంఘం ఏఐటీయూసీ అధ్యక్షుడు వాసిరెడ్డి సీతారామయ్య పలు సమస్యలను యాజమాన్యం దృష్టికి తీసుకువచ్చారు. సింగరేణి చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్ బలరామ్ మాట్లాడుతూ, గుర్తింపు కార్మిక సంఘం వివరించిన సమస్యలపై చర్యలు తీసుకుంటామని, ఆర్థిక పరమైన సమస్యలపై కమిటీలు వేసి, చర్యలు తీసుకుంటామన్నారు. హైదరాబాద్ లో సింగరేణి తరపున ఒక సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిని ఏర్పాటు చేయాలన్న ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు ప్రతిపాదనకు సిఎండి సానుకూలంగా స్పందించారు. కార్మికులకు సొంత ఇంటి పథకం సాధ్యాసాధ్యాలపై ఒక కమిటీని ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఈసందర్భంగా గుర్తింపు కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి రాజ్ కుమార్ తోపాటు వివిధ ఏరియా నుండి హాజరైన గుర్తింపు కార్మిక సంఘం ప్రతినిధులు అనేక ఉత్పత్తి సంబంధ సమస్యలను యాజమాన్యం దృష్టికి తీసుకువచ్చారు. ఈ సమావేశంలో పాల్గొన్న కార్మిక నాయకులు కొందరు మాట్లాడుతూ, సింగరేణి సిఎండి ఎన్ బలరామ్ ఎంతో సాదాసీదాగా కార్మికులతో కలిసిపోయి, వారి సమస్యలు తెలుసుకోవడంపై హర్షణీయమన్నారు. ఒక చైర్మన్ గా కంటే కార్మిక నాయకునిగా కార్మికుల్లో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుంటున్నారని ప్రశంసించారు. గతంలో కార్మికులు చైర్మన్ ని కలవడం అనేది ఎంతో అసాధ్యంగా ఉండేదని, అయితే సిఎండి ఎన్ బలరామ్ ను అందరూ కలుసుకునే అవకాశం కలుగుతుందన్నారు. ఆయన నిర్వహించిన చైతన్య యాత్రలో కార్మికులు నుండి అనేక సలహాలను ఆయన స్వయంగా విన్నారని, వీటిని పరిగణనలోకి తీసుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో డైరెక్టర్ ఈ అండ్ ఎం డి సత్యనారాయణ రావు, ఆపరేషన్స్ ఎల్వి సూర్యనారాయణ, పి అండ్ పి కె వెంకటేశ్వర్లు, కోల్ మూమెంట్ ఈడీ ఎస్డి ఎంసుభానీ, పర్సనల్ జీఎం ఐఆర్, పిఎం కవితా నాయుడు, జిఎం లు,

## విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ

**జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-



ప్రభుత్వం విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. శుక్రవారం జిల్లా లోని బెల్లం పల్లి మండల కేంద్రంలో గల సాంఘిక సంక్షేమ బాలుర ఉన్నత పాఠశాల, వసతి గృహాన్ని బెల్లం పల్లి రాజస్వ మండల అధికారి హరికృష్ణతో కలిసి సందర్శించి, తరగతి గదులు, వంటశాల, భోజనశాల, ఆర్ఓ ప్లాంట్, విద్యార్థుల గదులు,విద్యార్థులకు కల్పిస్తున్న సౌకర్యాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, ప్రభుత్వం విద్యార్థుల సంక్షేమంలో భాగంగా డైట్ చార్జీలను 40 శాతం, కాస్మోటిక్ చార్జీలను 200 శాతం పెంచిందని, నూతన మెనూ ప్రకారం విద్యార్థులకు సకాలంలో పోషక విలువలు కలిగిన ఆహారాన్ని అందించడంతో పాటు వారి ఆరోగ్యం పట్ల ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ద్వారా జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి పనులు చేపట్టి ప్రతి ప్రభుత్వ పాఠశాలలో త్రాగునీరు, విద్యుత్, మూత్రశాలలు, ప్రహరి గోడ, అదనపు గదులు ఇతర అన్ని మౌలిక సదుపాయాలు కల్పించడం జరుగుతుందన్నారు. ప్రభుత్వం విద్య, వైద్య రంగాలపై ప్రత్యేక దృష్టి సారిస్తుందని, కార్పొరేట్ విద్యా సంస్థలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో సౌకర్యాలు కల్పించడం జరుగుతుందని తెలిపారు. 10వ తరగతి వార్షిక పరీక్షలు సమీపిస్తున్నందున విద్యార్థులు ఏకాగ్రతతో చదివి, పరీక్షలలో ఉత్తమ ఫలితాల సాధన దిశగా కృషి చేయాలని సూచించారు. విద్యార్థులు ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకొని, ఉన్నత లక్ష్యాలను ఎంచుకొని, లక్ష్యల సాధన దిశగా పట్టుదలతో కృషి చేయాలని తెలిపారు. విద్యార్థుల సంక్షేమంలో భాగంగా సంక్షేమ వసతి గృహాలను ఆకస్మికంగా సందర్శించి, తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ప్రతి రోజు ఉదయం విద్యార్థుల ఆరోగ్యం కోసం వ్యాయామం, ధ్యానం చేయాలని తెలిపారు. ఉపాధ్యాయుల హాజరు, విద్యా బోధన, విద్యార్థులకు కల్పిస్తున్న సౌకర్యాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం విద్యార్థులతో కలిసి వసతి గృహంలో రాత్రి బస చేశారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి పోచయ్య, ప్రిన్సిపల్ శ్రీధర్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## ఘనంగా ఇస్లావత్ బిచ్చ నాయక్ వర్ధంతి

**బిచ్చ నాయక్ జ్ఞాపకార్థంగా వృద్ధులకు, వికలాంగులకు చేతి కర్రలు,**

**వాకర్స్ బహుకరించిన కుమారుడు ఇస్లావత్ రోజా కోటి నాయక్.**

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి టైమ్స్ ఆఫ్ వార్త



మహబూబాబాద్ రూరల్ మండలం బలరాం తండా గ్రామ పంచాయతీ పరిధిలో ఇస్లావత్ బిచ్చ నాయక్ వర్ధంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. బలరాం తండా గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న వయో వృద్ధులకు, వికలాంగులకు బిచ్చ నాయక్ జ్ఞాపకార్థంగా, తన కుమారుడు ఇస్లావత్ రోజా కోటి నాయక్ చేతి కర్రలు, వాకర్స్ బహూకరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి నరేష్, ఆశా వర్కర్ శారద, గ్రామ పంచాయతీ సిబ్బంది, గ్రామ మాజీ సర్పంచ్ కెలోతు చంద్రు, వీరన్న, హరిలాల్, రామ్ చంద్, బలరాం, చంద్రు తదితరులు పాల్గొన్నారు.

## కండ్ల ముందే ఎండుతున్న పంట

**కన్నీళ్లు పెడుతున్న రైతన్న**



టైమ్స్ ఆఫ్ వార్తా - సదాశివనగర్

కామారెడ్డి జిల్లా సదాశివనగర్ మండలం భూంపల్లి గ్రామానికి చెందిన రైతు మొగ్గం రమేష్ మూడున్నర ఎకరాలలో వరి నాట్లు వేయగా ఉన్న బోరు లో నీరు రాకపోవడంతో పంట ఎండిపోవడంతో కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు. ఈ సందర్భంగా తన పంట చేను చూడాలని రైతు మాజీ జెడ్పిటిసి రాజేశ్వరరావును కలిసి మొరపెట్టుకున్నారు. దీంతో ఆయన పంట చేనుకు వెళ్లి పరిశీలించగా ఎండిన పొలం దర్శనమిస్తుంది. భూగర్భ జలాల అడుగంటి పోవడంతో బోరులో నీళ్లు రాకపోవడం పంట కాపాడుకోవడానికి మరో బోరు తవ్వించిన నీరు పడకపోవడంతో దిక్కుతోచని పరిస్థితుల్లో రైతు లబోదిబోమంటున్నాడు. పెట్టుబడి ఖర్చు, కౌలు పైసలు తడిసి మోపెడై అప్పుల పాలు అవుతున్నానని రైతు ఆందోళన వ్యక్తం చేశారు. మూడున్నర ఎకరాలకు 80,000 కౌలు ఇచ్చి రైతు రమేష్ వ్యవసాయం చేస్తున్నారు. గ్రామానికి దగ్గరలో ఉండడంతో ఇతర పంటలు పెడితే కోతుల బెడద ఉందని వరి నాటు వేశాడు వేసిన నెల రోజులకే ఉన్న బోర్ నుంచి నీరు రావడం లేదని మళ్లీ కొత్త బోర్ వేసిన నీళ్లు పడకపోవడంతో దిక్కుతోచని స్థితిలో రైతు అయోమయంలో పడ్డారు. ఎలాగైనా తమను కాపాడాలని ప్రభుత్వాన్ని కోరారు. కెసిఆర్ పాలనలో ఏనాడు కరువులు చూడలేదని రైతు రమేష్ కన్నీరు మున్నీరు విలపించారు. గతంలో ఇలాంటి కరువు చంద్రబాబు హయాంలో వచ్చిందని మళ్లీ ఆయన శిష్యుడు సీఎం రేవంత్ రెడ్డి కావడంతోనే మళ్లీ కరువు చూస్తున్నామన్నా రు. ఎలాగైనా తమను ప్రభుత్వమే ఆదుకోవాలని లేకపోతే ఆత్మహత్య శరణ్యమని అన్నారు. కండ్ల ముందే ఎండుతున్న పంట కన్నీళ్లు పెడుతున్న రైతు రమేష్ ను మాజీ జెడ్పిటిసి పడిగెల రాజేశ్వరరావు, గ్రామ మాజీ ఉపసర్పంచ్ పసుల సాయిలు, కుమ్మరి సురేష్ ఓదార్చిచారు. ఎలాంటి ఆందోళన చెందవద్దని ధైర్యం చెప్పారు. వచ్చేకాలం రైతులదేనని కొన్ని ఇబ్బందులను ధైర్యంగా ఎదుర్కోవాలని మాజీ జెడ్పిటిసి రైతుకు ధైర్యం చెప్పారు అవుతుందని కన్నీళ్లు పెడుతూ చెప్పారు రైతు రమేష్ ను మాజీ జెడ్పిటిసి పడిగెల రాజేశ్వరరావు గ్రామ మాజీ ఉపసర్పంచ్ పసుల సాయిలు కుమ్మరి సురేష్ ఓదార్చి చారు ఎలాంటి ఆందోళన చెందవద్దని ధైర్యం చెప్పారు.

# స్త్రీ లేకపోతే సృష్టే లేదు...ప్రతి స్త్రీని గౌరవించాలి

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-



స్త్రీ లేకపోతే సృష్టే లేదని,ప్రతి స్త్రీని గౌరవించాలని రామగుండం పోలీస్ కమిషనర్ అడ్మిన్ డిసిపిసి రాజు తెలిపారు.అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని కమీషనరేట్ పోలీస్ కార్యాలయంలో మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళా అధికారులు,సిబ్బందితో కలిసి కేక్ కట్ చేసి,మిఠాయి పంచిపెట్టి, శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా మహిళా సిబ్బందిని శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం అడ్మిన్ డిసిపి సి రాజు మాట్లాడుతూ, మహిళలకు సంకల్ప శక్తి ఎక్కువగా ఉంటుందని, వారు ఏదైనా సాధించ గలరని తెలిపారు. మహిళలు అన్ని రంగాల్లో ఉన్నత స్థాయికి చేరుకుంటున్నారని, దేశంలో అన్ని రంగాల్లో పురుషులకంటే మహిళలు వివిధ రంగాల్లో మెరుగ్గా రాణిస్తున్నారని తెలిపారు. మహిళలకు పురుషులతో సమానంగా అన్ని రంగాల్లోనూ సమాన హక్కులు ఉన్నాయన్నారు. మహిళా అధికారులందరూ తమ పూర్తి శక్తితో పని చేసి, తమ కలలను సాకారం కోసం అహర్నిశలు పాటు పడాలని సూచించారు. పురుషుల కంటే స్త్రీలకు నిబంధత ఎక్కువ అని, కమిషనరేట్ పోలీస్ శాఖలో పలు విభాగాల్లో మహిళా పోలీస్ అధికారులు, సిబ్బంది సమర్థవంతంగా పని చేస్తున్నారని తెలిపారు. పోలీస్ స్టేషన్లో రిసెప్షన్ విధులు, కోర్టు డ్యూటీ అధికారి, రైటర్ వంటి బాధ్యతలు సమర్థవంతంగా నిర్వహిస్తున్నారన్నారు. గృహ హింస, వైవాహిక వివాదాలలో బాధిత మహిళలకు కౌన్సిలింగ్ ఇవ్వడంతో పాటు అనేక రకాల విధులను మహిళా పోలీస్ అధికారులు నిర్వహిస్తున్నారని,వారి సేవలు అభినంద నీయమని తెలిపారు. మహిళలు పలు రంగాలలో సాధిస్తున్న విజయాలు రానున్న తరాలకు మార్గదర్శకంగా నిలుస్తాయని, మహిళా అధికారులందరూ ధైర్యంగా ఉండాలని, తమ వృత్తిపరమైన బాధ్యతలను గౌరవంగా నిర్వహించాలని సూచించారు. జిల్లా మహిళా సిబ్బంది కోసం ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని వారికి అన్ని విధాలుగా అండగా ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ ఏసిపి ప్రతాప్, ఆర్ఐ లు దామోదర్, సంపత్, ఆర్ ఎస్ఐ లు ప్రవీణ్, వెంకటే, వివిధ విభాగాల మహిళా కానిస్టేబుల్, హోంగార్డు లు పాల్గొన్నారు.

## కుటుంబాన్ని తీర్చిదిద్దడం నుండి దేశాన్ని పాలించే వరకు మహిళల పాత్ర కీలకమైనది

**జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

కుటుంబాన్ని తీర్చిదిద్దడం నుండి దేశాన్ని పాలించే వరకు అన్ని రంగాలలో మహిళల పాత్ర కీలకమైనదని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. శనివారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా స్త్రీ, శిశు సంక్షేమశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలలో డిసిపి ఏ భాస్కర్, ఐపిఎస్, మంచిర్యాల నియోజకవర్గ శాసనసభ్యులు కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు, జిల్లా సంక్షేమశాఖ అధికారి రౌఫ్ ఖన్ లతో కలిసి హాజరై, జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, ప్రస్తుత సమాజంలో మహిళలు సామాజికంగా ఎంతో తోడ్పాటు అందిస్తున్నారని, దేశం ప్రథమ పౌరురాలి స్థానంతో పాటు ముఖ్యమంత్రులు, మంత్రులు, ఐఎఎస్, ఐపిఎస్, ఆర్మీ, నేవి, ఎయిర్ ఫోర్స్, శాస్త్రవేత్తలుగా అన్ని రంగాలలో రాణిస్తున్నారని, ప్రతి రంగంలో ఉత్తమ ప్రతిభ కనబరుస్తున్న మహిళలు సాధిస్తున్న విజయాలకు గుర్తించి మరింత ప్రోత్సాహించాలని అన్నారు. లింగ బేధం లేకుండా అబ్బాయిలను, అమ్మాయిలను ఒకేలా చూస్తూ, సమాన అవకాశాలు కల్పించాలని,తద్వారా మహిళలు ఎదగడానికి ఎక్కువ అవకాశాలు అందించడం జరుగు తుందన్నారు. ఓర్పు, సహనంతో కుటుంబాన్ని తీర్చిదిద్దడంతో పాటు సంస్కారం కలిగిన భావిత రాలను అందించడంలో మహిళల పాత్ర ఎంతో ముఖ్యమని తెలిపారు. మహిళలకు ఆత్మస్థైర్యమే గొప్ప ఆయుధమని, మహిళల సంక్షేమం కోసం ప్రభుత్వం అనేక భద్రతా చర్యలు చేపడు తుందన్నారు. ప్రభుత్వం మహిళల సంక్షేమానికి కృషి చేస్తూ, ఆర్థికంగా అభివృద్ధి చెందే దిశగా



ప్రోత్సహిస్తుందని, అన్ని రంగాలలో మహిళలకు ప్రాధాన్యత ఇస్తుందని, ఆర్థిక స్వావలంబన పొందడంలో అనేక అవకాశాలు కల్పించడం జరుగుతుందని వివరించారు. అనంతరం జిల్లాలో ఉత్తమ సేవలు అందించిన మహిళా అధికారులు, ఉద్యోగులను ప్రశంసా పత్రాలు, శాలువాలతో సత్కరించారు.ఈ సందర్భంగా చిన్నారులు చేసిన సాంస్కృతిక ప్రదర్శనలు అందరినీ అలరించాయి. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, సంబంధిత శాఖల అధికారులు, అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

## హనుమాన్ విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవంలో పాల్గొన్న కాసుల బాలరాజు



టైమ్స్ ఆఫ్ వార్తు- బాన్సువాడ:

బాన్సువాడ గౌలిగూడా లో హనుమాన్ విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవానికి రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ కార్పొరేషన్ చైర్మన్ కాసుల బాలరాజ్ పాల్గొని ప్రత్యేక పూజలు, యజ్ఞ యాగాదులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన హనుమంతుని కృపతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని దేవుని ప్రార్థించినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, తదితరులు, పాల్గొన్నారు.

## బోర్లం బారాస ఆధ్వర్యంలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు



టైమ్స్ ఆఫ్ వార్తు- బాన్సువాడ:

బాన్సువాడ గ్రామీణ మండలం బోర్లం గ్రామంలో బారాస పార్టీ ఆధ్వర్యంలో శనివారం మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని గ్రామంలోని వివిధ శాఖల్లో పని చేస్తున్న మహిళలను బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో అంగన్వాడి టీచర్లు, ఆశ వర్కర్లు, మహిళా సంఘాల వివోఏలు, పారిశుద్ధ కార్మికుల సేవలు గ్రామానికి ఎంతో అవసరమని, వాటిని వారు సమర్థవంతంగా నిర్వహిస్తున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో బోర్లం గ్రామం బారాస పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, వివిధ శాఖల మహిళా సిబ్బంది, తదితరులు, పాల్గొన్నారు.

since 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com



# ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం






టైమ్స్ అఫ్ వార్త -గాంధారి

గాంధారి మండల కేంద్రం లో మరియు పలు గ్రామాల్లో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి, మహిళా సాధికారతపై ప్రసంగాలు చేశారు. ఈ వేడుకల్లో మహిళల ప్రాముఖ్యత, సమాజంలో వారి పాత్ర, మహిళా సాధికారత ఆవశ్యకతపై చర్చించారు. మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని, సమాజ అభివృద్ధికి కృషి చేయాలని వక్తలు పిలుపునిచ్చారు. మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని పలు గ్రామాల్లో మహిళలకు వివిధ పోటీలు నిర్వహించి, బహుమతులు అందజేశారు. మహిళా సంఘాల సభ్యులు ర్యాలీలు నిర్వహించి, మహిళా హక్కులపై అవగాహన కల్పించారు. ఈ వేడుకల్లో భాగంగా మహిళా సాధికారత, మహిళల హక్కులు, సమాజంలో మహిళల పాత్ర వంటి అంశాలపై చర్చలు జరిగాయి. మహిళలు అన్ని రంగాల్లో పురోగతి సాధించాలని, సమాజ అభివృద్ధికి తమవంతు కృషి చేయాలని వక్తలు పిలుపునిచ్చారు. మహిళా దినోత్సవం సందర్భంగా వారు అన్ని రంగాల్లో పురోగతి సాధించాలని, సమాజ అభివృద్ధికి తమవంతు కృషి చేయాలని నిశ్చయించుకున్నారు.

# అగ్ని బాధితులకు బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి ఆర్థిక సహాయం..

## రెండు పడక గదులు నిర్మించి ఇస్తామని భరోసా...

టైమ్స్ ఆఫ్ వార్తు- బాన్సువాడ:



వారం రోజుల క్రితం విద్యుత్ ఘాతంతో కామారెడ్డి జిల్లా బీర్కూర్ దళితవాడలో మూడు పెంకుటిల్లు దగ్ధమై సర్వస్వం కోల్పోయి రోడ్డును పడ్డ బాధితులను ఆదుకోవడానికి మానవతా దృక్పథంతో మాజీ మంత్రి మాజీ శాసనసభ పతి, ప్రస్తుత ఎమ్మెల్యేహాపోచరం శ్రీనివాస్ రెడ్డి,హాపహౌష్ట్ర ఆగ్రో చైర్మన్ కాసుల బాలరాజుహా మాజీ డీసీసీబీ చైర్మన్ పోచరం భాస్కర్ రెడ్డిహాహౌనివారం అగ్ని బాధిత కుటుంబాలకు త మ వంతుగాహాఆర్థిక సాయం అందించారు. ఒక్కొక్కరికి 10000 ఆర్థిక సహాయం చేసినారు.హాహౌముగ్గురి కుటుంబ లకు ఇందిరమ్మ ఇళ్ల నిర్మించి ఇస్తాను అని భరోసా కల్పించారు.సంఘటన జరిగిన విషయంపై పోచారంహావిచారం వ్యక్తం చేశారు. బాధితులకు ఎల్లప్పుడూ తాము అండగా ఉంటారని, వారికి మనోధైర్యం కల్పించారు. ఈ కార్యక్రమంలో 50 మంది మాల కుల పెద్ద ల తోపాటు బీర్కూర్ గ్రామ పెద్దలు మియపురం శశికాంత్, మాజీ ఎంపీటీసీ సందీప్, విజయ్ ప్రకాశ్, యమా రాములు, అవారి గంగారాం, సంబు రాజు పటేల్, అరిఫ్, లయాక్, మన్నా న్, లాడగం గంగారాం, సానేపు గంగారాం,హాకొరిమే రఘు, బాస్వంత్, యువకులు, ఉన్నారు.

# రాందాస్ భగత్ విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవం



టైమ్స్ అఫ్ వార్త -గాంధారి

బాన్సువాడ మండలంలోని హన్మజీపేట గ్రామం లో ఆధ్యాత్మిక శోభతో వెలిగిపోతోంది. గ్రామ దేవత లక్ష్మమ్మ తల్లి ఆలయ ప్రాంగణంలో నూతనంగా నిర్మించిన మందిరంలో రాందాస్ భగత్ విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవానికి సర్వం సిద్ధమైంది. ఈ నెల 9వ తేదీన ఆదివారం రోజు భక్తుల సమక్షంలో వైభవంగా విగ్రహ ప్రతిష్ఠాపన జరగనుంది. రాందాస్ భగత్ మహత్యం గురించి గ్రామస్తులు ఏమంటున్నారంటే: "రాందాస్ భగత్ ఎంతో మహిమాన్వితుడు. ఆయన ఆశీస్సులతో మా గ్రామం సుభిక్షంగా ఉంటుంది. ఆయన విగ్రహాన్ని ప్రతిష్ఠించడం మాకెంతో ఆనందాన్నిస్తోంది" అని గ్రామస్తులు భక్తిభావంతో తెలిపారు. ఈ పవిత్ర కార్యక్రమంలో పాల్గొని రాందాస్ భగత్ కృపకు పాత్రులు కావలసిందిగా భక్తులందరినీ ఆహ్వానిస్తున్నారు.

# మహిళలు ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలి..సబ్ కలెక్టర్ కిరణ్మయి..

టైమ్స్ ఆఫ్ వార్తు- బాన్సువాడ:



మహిళలు ధైర్యం ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలని బాన్సువాడ సబ్ కలెక్టర్ కిరణ్ మయి సూచించారు. మహిళా దినోత్సవం సందర్భంగా శనివారం ఆమె మాట్లాడారు. ఆత్మవిశ్వాసంతో ఏ పని తలపెట్టిన మహిళలు విజయం సాధిస్తారని పేర్కొన్నారు. కుటుంబ సభ్యుల ప్రోత్సాహం లక్ష్యాన్ని అయినా సులువుగా చేరుకో వచ్చని చెప్పారు. ప్రస్తుతం మహిళలు అన్ని రంగాలు రాణిస్తున్నారని ఆమె తెలిపారు. తాను ఐఏఎస్ కావడంలో తన భర్త,కుటుంబ సభ్యుల ప్రోత్సాహం ఎంతగానో ఉ ందన్నారు.మహిళలు ఉన్నతమైన లక్ష్యంతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.

# మహిళా ఎస్సై, సిబ్బందిని సన్మానించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు......



టైమ్స్ ఆఫ్ వార్తు- బాన్సువాడ:

బాన్సువాడ నియోజకవర్గం నసురుల్లాబాద్ మండల కేంద్రంలో శనివారం మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఎస్ఐ లావణ్య తోపాటు పిఎస్ మహిళా సిబ్బందిని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నందు పటేల్ ఆధ్వర్యంలో నాయకులు శాలువతో ఘనంగా సత్కరించారు. అనంతరం అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అయినాల లింగం, మాజీ సర్పంచ్ సత్యనారాయణ, మాజీ సర్పంచ్ హాజీపూర్ చంటి, సాయ గౌడ్ ,శివప్రసాద్, తో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, అభిమానులు, తదితరులు ,పాల్గొన్నారు.

# మున్సిపల్ మహిళా కార్మికులను సన్మానించిన బారాస నాయకులు...



టైమ్స్ ఆఫ్ వార్తు- బాన్సువాడ:

బాన్సువాడ పట్టణంలోని బారాస పార్టీ కార్యాలయంలో శనివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ షేక్ జుబేర్ మున్సిపాలిటీ మహిళా కార్మికులకు శాలువా, పూలమాలతో, ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళా కార్మికుల ను సత్కరించుకోవడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో బాన్సువాడ బారాస నాయకులు మో చి గణేష్, ఎర్రవటి సాయిబాబా, గౌస్, ఆటో మౌలా, చాకలి సాయిలు, తోపాటు బారాస నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, బారాస కుటుంబ సభ్యులు, తదితరులు, పాల్గొన్నారు.

# సౌత్ జోన్ వెటరన్ క్రికెట్ టోర్నీలో తెలంగాణ జట్టు విజయం

## అద్భుతమైన బౌలింగ్ ప్రదర్శించి నాలుగు వికెట్లు పడగొట్టిన నయీమ్

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ స్పోర్ట్స్






ఎం. ఎల్. జయసింహ సౌత్ జోన్ వెటరన్ క్రికెట్ టోర్నమెంట్లో వెటరన్ క్రికెట్ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ జట్టు విజయం సాధించింది. బోర్డు ఫర్ వెటరన్ క్రికెట్ ఇన్ ఇండియా ఆధ్వర్యంలో హైదరాబాదులో ఈ టోర్నమెంట్ నిర్వహించారు. ఇందులో సౌత్ జోన్ పరిధిలోని తెలంగాణ, తమిళనాడు, కర్ణాటక, కేరళ, ఆంధ్ర ప్రదేశ్ జట్లు ప్రాతినిధ్యం వహించాయి. అయితే తెలంగాణ వెటరన్ క్రికెట్ అసోసియేషన్ జట్టుకు హైదరాబాదుకు చెందిన కెప్టెన్ కే. ప్రవీణ్ నాయకత్వంలో డిఎస్పి రాంబాబు వైస్ కెప్టెన్ గా వ్యవహరిస్తున్నారు. ఇందులో యావత్ తెలంగాణ రాష్ట్ర జట్టులో నిజామాబాద్ కు చెందిన సయ్యద్ నయీమ్ ఈ జట్టులో ప్రాతినిధ్యం వహించడం విశేషం. ఈ టోర్నమెంట్ లో భాగంగా ఫైనల్ మ్యాచ్లో తమిళనాడు జట్టుతో తెలంగాణ రాష్ట్ర జట్టు తలపడగా మొదట బ్యాటింగ్ చేసిన తెలంగాణ జట్టు నిర్ణీత ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 230 పరుగులు చేసింది. అనంతరం బ్యాటింగ్ చేసిన తమిళనాడు జట్టు 20 ఓవర్లలో 9 వికెట్లు కోల్పోయి కేవలం 164 పరుగులు మాత్రమే చేయగలిగింది. ఇందులో నిజామాబాద్ కు చెందిన సయ్యద్ నయీమ్ అద్భుత బౌ లింగ్ ప్రదర్శించి నాలుగు ఓవర్లు వేసి నాలుగు వికెట్లను పడగొట్టడం గమనార్హం. ఈ ఫైనల్ మ్యాచ్ లో తెలంగాణ రాష్ట్ర జట్టు విజయానికి నయీమ్ అద్భుత బౌలింగ్ ప్రదర్శించి వెన్నెముకగా నిలిచాడని పలువురు ఆయనను అభినందించారు. దీంతో త్వరలో డెహ్రాడూన్ లో జరిగే ఈస్ట్ జోన్, వెస్ట్ జోన్, నార్త్ జోన్, సౌత్ జోన్, సెంట్రల్ జోన్ జట్ల మధ్య జరిగే ఇండియా లెవెల్ టోర్నమెంట్ లో ప్రాతినిధ్యం వహించనున్నట్లు నయీమ్ తెలిపారు.

# బాన్సువాడ బిజెపి ఆధ్వర్యంలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు



టైమ్స్ ఆఫ్ వార్తు- బాన్సువాడ:

భారతీయ జనతా పార్టీ బాన్సువాడ శాఖ ఆధ్వర్యంలో బాన్సువాడ ఆర్టీసీ డిపోలో మహిళ దినోత్సవం పురస్కరించుకొని శనివారం బాన్సువాడ డిపో మేనేజర్ సరిత తోపాటు మహిళా కండక్టర్లకు శాలువాతో సత్కరించి, మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలపడం జరిగింది. ఈ సందర్భంగా బిజెపి నాయకులు మాట్లాడుతూ సమాజ అభివృద్ధిలో మహిళల పాత్ర కీలకమని, అందుకని కేంద్ర ప్రభుత్వం చట్టసభల్లో మహిళల కొరకు 33% రిజర్వేషన్ను కల్పించడం జరిగిందని, దీనివలన రాజకీయాల్లో మహిళల భాగ్య సామ్యం మరింత పెరుగుతుందని, అదేవిధంగా దేశ అభివృద్ధిలో మహిళల పాత్ర కీలకంగా మారుతుందని, రాజకీయాల్లోనే కాకుండా మహిళలకు అన్ని రంగాలలో సమాన అవకాశాలు కల్పించడానికి భారతీయ జనతా పార్టీ ఎల్లప్పుడు కృషి చేస్తూనే ఉంటుంది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో బాన్సువాడ అసెంబ్లీ కన్వీనర్ శ్రీనివాస్, శ్రీనివాస్ రెడ్డి, జిల్లా కార్యదర్శి శంకర్ గౌడ్, బిజెపి రూరల్ అధ్యక్షులు మజ్జిగ శ్రీనివాస్, తృప్తి ప్రసాద్, బీజేపీ నాయకులు మోహన్ రెడ్డి, కొనాల గంగారెడ్డి, చీకటి రాజు, చిరంజీవి ,వెంకట్, శంకర్, రామకృష్ణ ,సాయి రెడ్డి, సాయి ప్రసాద్, శివకుమార్, దత్తు, లక్ష్మణ్ ,సంతోష్, తదితరులు, పాల్గొన్నారు.

# ఆంజనేయ స్వామి స్థిర ప్రతిష్ఠ మహోత్సవంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే ఏనుగు రవీందర్ రెడ్డి



టైమ్స్ ఆఫ్ వార్త- బాన్సువాడ:

బాన్సువాడ నియోజకవర్గం,బాన్సువాడ గ్రామీణ మండలంలోని కొల్లూరు గ్రామంలో శ్రీశ్రీశ్రీ ఆంజ నేయ స్వామి స్థిర ప్రతిష్ఠ మహోత్స కార్యక్రమంలో శనివారం పాల్గొన్న మాజీ శాసన సభ్యులు, బాన్సువాడ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఏనుగు రవీందర్ రెడ్డి.ఆయన వెంట బాన్సు వాడ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు,అభిమానులు, ఉన్నారు.

# రాజకీయ లబ్ధి కోసమే కాంగ్రెస్ ప్రభుత్వం పై బీఆర్ఎస్ నాయకుల బురద రాజకీయాలు

## నాగం సుధాకర్ రెడ్డి నూతనకల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు



టైమ్స్ ఆఫ్ వార్త సూర్యాపేట జిల్లా ప్రతినిధి(పోతరాజు వెంకన్న)

కావాలని బీ.ఆర్.ఎస్ నాయకులు రాజకీయ లబ్ధి కొరకు కాంగ్రెస్ ప్రభుత్వం పై బురద జల్లుతున్నారని సూర్యాపేట జిల్లా నూతనకల్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నాగం సుధాకర్ రెడ్డి అన్నారు.రైతులకు నీళ్లు అందించలేదనే సాకుతో రాజకీయ బురద జల్లుతున్నారని ఆయన అన్నారు.శనివారం నూతనకల్ మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ.తుంగతుర్తి నియోజకవర్గం లో గత దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ హయాంలోనే ఎస్సారెస్పీ కాలువ తీయించబడిందని బీ.ఆర్.ఎస్ నాయకులు గుర్తు ఏరగాలని అన్నారు.సాగునీటి శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి తో స్థానిక ఎమ్మెల్యే మందుల సామేలు మాట్లాడి గత నెల రోజుల క్రితం కాలువ విడుదల చేశారని ఆయన అన్నారు. వారాబంది ప్రకారం నీటిని విడుదల చేస్తుండడంతో చివరి ఆయకట్ట వరకు నీరు చేరడం లేదని ఆయన అన్నారు.ఎస్సారెస్పీ కెనాల్ లో నీరు అడుగంటి పోవడం వలన నీటి విడుదల ఆగిపోయిందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ రైతుల కోసం పోరాడే పార్టీ అని,కచ్చితంగా రైతులకు నీటిని విడుదల చేయడం జరుగు తుందని అన్నారు.రైతులను ఇబ్బంది పెట్టేటటువంటి ఎలాంటి చర్య కాంగ్రెస్ పార్టీ చెయ్యదని ఆయన అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక రైతుల సంక్షేమమే ధ్యేయంగా ఏకకాలంలో రెండు లక్షల రూపాయలు రుణమాఫీ చేసిన చరిత్ర కాంగ్రెస్ పార్టీ అని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రం రావులపెల్లి లో అంతర్జాతీయ మహిళా దినోత్సవం

టైమ్స్ ఆఫ్ వార్త సూర్యాపేట జిల్లా ప్రతినిధి(పోతరాజు వెంకన్న)



అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం రావులపెల్లి యందు మహిళ ఉద్యోగినులు కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు.డాక్టర్ లింగమూర్తి మహిళలు ఆర్థికంగా,సామాజికంగా,విద్య,ఉపాధి,అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని కొని యాడారు. అనంతరం శాలువాలతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో పి హెచ్ ఎన్ టీకేఆర్ లక్ష్మి, సూపర్వైజర్స్ ఉపేంద్ర,రజాల్ బి, ఫార్మసిస్ట్ శోభ రాణి,భారతి,రజిత, రూప,స్వప్న, స్వాతి, కమల, మనీ, నాగమణి ,మౌనిక, నాగలక్ష్మి ఆఫ్రిన్, శైలజ, ఆశాలు ఎల్డి కంప్యూటర్ నవీన్,ఆకారపు భాస్కర్, హెల్త్ అసిస్టెంట్స్ గాజుల సోమన్న ,చారి,యాదగిరి, పాల్గొన్నారు.

**PRINTED, PUBLISHED & OWNED BY** MANKALA DASU, H.NO, 3-8-289, Road No. 2 SURYODAYA COLONY , LB NAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor MANKALA DASU, RNI NO. **APTEL/2007/22828** CELL: 9705506999

since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
ఆదివారం,
09-03-2025
8

## కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం

**మహిళ ఎక్కడైతే గౌరవించబడుతుందో అక్కడ దేవతలు కొలువు ఉంటారు**

**మహిళా అంతర్జాతీయ దినోత్సవ శుభాకాంక్షలు**

**నూతనకల్ మాజీ సర్పంచ్ తీగల కరుణ శ్రీ గిరిధర్ రెడ్డి**

టైమ్స్ ఆఫ్ వార్త సూర్యాపేట జిల్లా ప్రతినిధి(పోతరాజు వెంకన్న)



సూర్యాపేట జిల్లా నూతనకల్ మండలం మాజీ సర్పంచ్ తీగల కరుణశ్రీ గిరిధర్ రెడ్డి విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ... . కోటి మంది మహిళలు కోటీశ్వరులు చేయడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యంగా పనిచేస్తుందన్నారు. కనులు తెరిచిన క్షణం నుండి బంధం కోసం, బాధ్యత కోసం, కుటుంబం కోసం, అందర్నీ కనుపాపలా తలచి, ఆత్మీయత పంచి, తన వారికోసం అహోర్నిశలు కష్టించి, వారిని సహించి, వారి భవిష్యత్తు గురించి తన ఇంటిని నందన మనం చేసే స్త్రీ మూర్తిలందరికి. మహిళా అంతర్జాతీయ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. మహిళలు అన్ని రంగాలలో ఎదిగి పురుషులతో సమానంగా ఉన్నత శిఖరాలను అందుకోవాలని ఈ సందర్భంగా తెలియజేశారు. మహిళ తల్లిలా లాలిస్తూ, చెల్లిగా తోడుంటూ, భార్యగా బాగోగులు చూసుకొంఉంటూ, దాసిలా పనిచేస్తుంది అని తెలియజేశారు. స్త్రీలు సాధికారత పొందాలంటే వారి ఆంక్షలు సమాజం ఆమోదం తెలపాల్సిందే అన్నారు. ఈ గవర్నమెంట్ స్త్రీలకు రాజ్యాధికార రిజర్వేషన్ కల్పించారు.వాటిని ప్రతి మహిళ సద్వినియోగం చేసుకొని రాజ్యాధికార దిశగా ఎదగాలన్నారు. ఉమ్మడి నల్గొండ మంత్రివర్యులు కొమరెడ్డి వెంకట్ రెడ్డి గారు, ఉత్తంకుమార్ రెడ్డిగారు, స్థానిక ఎమ్మెల్యే మందుల సామేల్ గారు, మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి గారు, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు చెవిటి వెంకన్న గారు, మహిళలకు రాజకీయాలలో ఎదిగేలా అవకాశాలు కల్పించాలని మహిళా దినోత్సవం సందర్భంగా కోరారు.

## ముస్లింలను ఓటు బ్యాంకుగా చూసే ధోరణి మారాలి

**ముస్లిం జనసంఖ్య ఆధారంగా అన్ని పార్టీలు**

**స్థానిక సంస్థల ఎన్నికల్లో ముస్లింలకు**

**ప్రాతినిధ్యం కల్పించాలి:-**

**ముస్లిం ఐక్య సంఘం మండల కమిటీ అధ్యక్షులు**

**షేక్ మహబూబ్ పాషా డిమాండ్**

టైమ్స్ ఆఫ్ వార్త - బోనకల్





మండల పరిధిలోని, ముష్టికుంట్ల గ్రామంలో కొత్త మసీదు నందు జరిగిన సమావేశంలో ముస్లిం ఐక్య సంఘం బోనకల్ మండల కమిటీ అధ్యక్షులు షేక్ మహబూబ్ పాషా మాట్లాడుతూ తాజా తెలంగాణ కుల గణన ఆధారంగా ముస్లిం జనసంఖ్య అనేక ప్రాంతాల్లో చాలా ప్రాధాన్యంగా ఉందని స్పష్టంగా తెలుస్తుందన్నారు. ఈ నేపథ్యంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో జన సంఖ్య ప్రకారం ముస్లింలకు ప్రాతినిధ్యం కల్పించాలని అన్ని రాజకీయ పార్టీలకు డిమాండ్ చేశారు. ప్రతి రాజకీయ పార్టీ ఇప్పటివరకు ముస్లింలను కేవలం ఓటు బ్యాంకుగా పరిగణించింది అని, ఇప్పుడు ఈ స్థితి మారాలి అన్నారు. ముస్లిం సమాజం హక్కుల రక్షణ కోసం ముస్లింలకు వారి సంస్కృతి, భాష ,అభ్యంతరాలు మరియు అవసరాలకు సరిపోయే విధంగా ప్రాతినిధ్యం ఇవ్వడం వలనే సమానత్వం ,న్యాయం అందుతుందన్నారు. మండలంలో వివిధ రాజకీయ పార్టీల్లో ఉన్న ముస్లింలకు తగు ప్రాధాన్యత ఇవ్వాలని డిమాండ్ చేశారు. మండలంలోని ముస్లిం స్మశాన వాటికల అభివృద్ధికి, మండల కేంద్రంలో ఉర్దూగర్ (షాది ఖానా) నిర్మాణానికి, మసీదులలో మౌలిక సౌకర్యాలకు నిధులు మంజూరు చేయాలని ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్ర మార్క కి విజ్ఞప్తి చేశారు.రంజాన్ మాసం సందర్భంగా ముస్లిం ఐక్య సంఘం సెంట్రల్ కమిటీ అధ్యక్షులు షేక్ మౌలానా ముజాహిద్ , మండల ఇంచార్జ్ సెంట్రల్ కమిటీ ఉపాధ్యక్షులు హుస్సేన్ సెంట్రల్ కమిటీ సౌజన్యంతో తోఫా వంటి అనేక కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. ఈ సందర్భంగా ఈరోజు ముష్టికుంట్ల గ్రామంలో రెండు నిరుపేద కుటుంబాలకు పదివేల రూపాయలు ఆర్థిక సహాయం అందించారు ముస్లిం ఐక్య సంఘం సభ్యత్వాన్ని త్వరగా పూర్తి చేయాలని మస్జిద్ కమిటీ సభ్యులకు పిలుపునిచ్చారు.ఆదివారం మధిర లో జరిగే సెంట్రల్ కమిటీ సమావేశానికి మండల కమిటీ సభ్యులు హాజరు కావాలన్నారు.మండల కమిటీ ప్రధాన కార్యదర్శి చాంద్ సాహెబ్ , సెంట్రల్ కమిటీ సభ్యులు షేక్ జానీ మియా ,ఉపాధ్యక్షులు షాజహాన్, కార్యదర్శి రఫీ, కమిటీ సభ్యులు రంజాన్, డాక్టర్ హసన్, షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్ఎస్ఎఫ్ స్థలాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే...

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి





ఎడపల్లి మండలంలోని అంబం గ్రామ సమీపంలో గల నిజాంషుగర్ ఫ్యాక్టరీ భూములను బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు తో కలిసి శనివారం పరిశీలించారు.శనివారం ఆయన బోధన్ లో నిర్వహించే కార్యక్రమంకు వెళుతూ ఈ స్థలాలను పరిశీలించారు. ప్రభుత్వ నర్సింగ్ కళాశాల నిర్మాణం కోసం రోడ్డు, రవాణా వసతి వంటి వాటికి అనువైన వాతావరణం ఉండడాన్ని గమనించిన కలెక్టర్,సమగ్ర వివరాలతో ప్రతిపాదనలు పంపాలని స్థానిక అధికారులకు సూచించారు.వీరి వెంట బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో,డీఈఓ అశోక్, తహశీల్దార్ విఠల్, సంబంధిత శాఖల అధికారులు,ఉన్నారు.

## కత్తులతో దాడి. ముగ్గురికి తీవ్ర గాయాలు.



టైమ్స్ ఆఫ్ వార్త -మాక్లూర్.

కత్తులతో దాడి చేయగా ముగ్గురుగి తీవ్ర గాయాలైన సంఘటన వెలుగు చూసింది. స్థానికులు తెలిపిన ప్రకారం వివరాలు ఇలాఉన్నాయి. మాక్లూర్ మండల అమ్రాద్ తాండా కు చెందిన రేషన్ బియ్యం పంపిణి విషయంలో జరిగిన మాటమాటపెరిగి కట్టిపోట్లకు దారితీసింది.అమ్రాద్ తాండా రేషన్ డీలర్ గా జ్యోతిరామ్ భార్య సునీత నిర్వహిస్తున్నది.తమకు ఎక్కువ బియ్యం కావాలంటూ డీలర్‌ను విక్రమ్, పీర్సింగ్ కోరగా,సునీత లేవని కోటప్రకారం ఇవ్వడం జరుగుతుందని తెలుగా, విక్రమ్ పీర్ సింగ్ అనే ఇద్దరు గొడవ పడ్డారు.ఈ విషయమై డీలర్ సునీత భర్త జ్యోతి రాం కి తెలుపగా,అతనితోపాటు అతని సోదరులు శ్రీనివాస్,రాజు నాయక్, అక్కడకు వచ్చి దముదాయించగా (గొడవ వద్దని అడ్డుకోగా) విక్రమ్ అనే వ్యక్తి ఇంటిలోకి వెళ్లి కత్తి తీసుకువచ్చి.జ్యోతిరామ్,రాజు నాయక్,శ్రీనివాస్ పై దాడి చేయగా ముగ్గురికి గాయాల య్యాయని స్థానికులు తెలిపారు. ఇట్టి విషయమై జ్యోతిరామ్ భార్య డీలర్ సునీత పిర్యాదు మేరకు, కేసునమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నామని మాక్లూర్ ఎస్ ఐ రాజశేఖర్ తెలిపారు.

## మిలియన్ మార్చ్ డే ను జయప్రదం చేద్దాం.. తెలంగాణ ఉద్యమకారుల జేఏసి

**ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలి...**

**తెలంగాణ జర్నలిస్ట్ ఫ్రెంట్ అధ్యక్షులు మోహన్ బైరాగి..**




టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

గ్రేట్ తెలంగాణ మిలియన్ మార్చ్ డే ను జయప్రదం చేయాలని టి యు జేఏసి చైర్మన్ సుల్తాన్ యాదగిరి, సెక్రటరీ జనరల్ తుమ్మల ప్రఫుల్ రాంరెడ్డి అన్నారు. దీనికి సంబంధించిన కరపత్రం ను సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో వివిధ ప్రజా సంఘాలు, పార్టీల నాయకులతో కలసి వారు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎస్ యాదగిరి, ప్రఫుల్ రాంరెడ్డి మాట్లాడుతూ మాట్లాడుతూ.. 2011 మార్చి 10 న సీమాంధ్ర దోపిడీ పాలన పై తెలంగాణ ప్రజలు తిరుగుబాటు జెండా ఎత్తిన రోజని, తెలంగాణ ప్రజలు తెగించి తెగువతో పోరాడారని తెలిపారు. తెలంగాణ ఉద్యమ అకాంక్షలను, ఉద్యమకారుల గోడును మాజీ సీఎం కెసిఆర్ విస్మరించి తెలంగాణను విధ్వంసం చేశాడని మండి పడ్డారు. మిలియన్ మార్చ్ తెలంగాణ ఉద్యమానికి ఊపిరులు ఊదిందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఉద్యమకారులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. 250 గజాల ఇంటి స్థలం, రూ.30,000 గౌరవ వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈనెల 10న మిలియన్ మార్చ్‌డేను గుర్తు చేసుకునేందుకు హైదరాబాదుకు తరలిరావాలని తెలిపారు. మిలియన్ మార్చ్ స్పూర్తి దినం సందర్భంగా అమర జ్యోతి నుంచి గన్ పార్క్ వరకు ర్యాలీ ఉంటుందని, ఈ కార్యక్రమంలో మేధావులు వివిధ ప్రజా సంఘాలు పార్టీల నాయకులు పాల్గొంటున్నారని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మహిళా ఉద్యమకారుల వేదిక అధ్యక్షులు కోతి మాధవి,టి జేఏసీ జి ఎస్ బత్తుల సోమయ్య,విద్యార్థి ఉద్యమకారుల వేదిక అధ్యక్షులు కంచర్ల భద్రి, తెలంగాణ జర్నలిస్ట్ ఫ్రెంట్ అధ్యక్షులు మోహన్ బైరాగి, చంద్రన్న ప్రసాద్, వి. యాదగిరి, డోలక్ యాదగిరి, స్వరూప, సుజ్జి, కె రాజేంద్ర ప్రసాద్ పాల్గొన్నారు...

## ప్రజలకు సేవ చేయాలి మంచి చేయాలి మంచి జరగాలి అని పని చేస్తే పదవులు వాటి అంతటవే వస్తాయి.. బండి రమేష్

**మహిళలందరికీ అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు..**




టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

ప్రజలకు సేవ చేయాలి మంచి చేయాలి మంచి జరగాలి అనే దృక్పథంతో పని చేస్తే పార్టీలో పదవులు వాటి అంతటవే వస్తాయని కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ, ఇంచార్జి బండి రమేష్ అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా వందల మంది మహిళలతో కలిసి ఆయన శనివారం బాలానగర్ లోని పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేశారు. హాజరైన పార్టీ కార్యకర్తలు, మహిళలందరికీ అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా, బండి రమేష్ మాట్లాడుతూ అధికారం అవకాశం మగవాళ్ళ నుండి ఆశించే స్థాయి నుంచి అవకాశాలను అందిపుచ్చుకొని ఆకాశమంత ఎత్తుకు ఎదిగిన మహిళలు దేశానికే గర్వకారణం అని పేర్కొన్నారు.మళ్లీ ఎన్నికలు వచ్చేనాటికి కోటి మంది మహిళలని కోటీశ్వరులను చేయాలనే సంకల్పంతో పార్టీ, రాష్ట్ర ప్రభుత్వం దృఢ సంకల్పంతో ఉన్నాయన్నారు.పార్టీ పదవులు త్వరలోనే అందరికీ వస్తాయన్నారు.దేశంలో ఏ రాష్ట్ర ప్రభుత్వం చేయని విధంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బీసీ కుల గణన చేసిందన్నారు. కాంగ్రెస్ పార్టీ 42 శాతం సీట్లు బీసీలకు కేటాయించిందన్నారు.రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో 50 శాతం సీట్లు మహిళలకు కేటాయిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ సీనియర్ నాయకులు,మార్కెటింగ్ కమిటీ మెంబెర్స్, టెంపుల్ కమిటీ మెంబర్స్ ,బ్లాక్ అధ్యక్షులు, బ్లాక్ మహిళా అధ్యక్షురాలు, డివిజన్ అధ్యక్షులు, డివిజన్ మహిళా అధ్యక్షురాలు , యూత్ కాంగ్రెస్, ఎన్ఎస్ యూఐ నాయకులు, మైనారిటీ నాయకులు, ఏస్సీ సెల్ నాయకులు, బీసీ సెల్ నాయకులు కార్యకర్తలు , యూత్ నాయకులు, పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేశారు..

## కార్పొరేటర్ రోజా దేవి రంగారావు ఆధ్వర్యంలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు.




టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

వివేకానంద డివిజన్ లో గల మాధవరం నగర్ కమ్యూనిటీ హాల్ లో ఆశా వర్కర్లు అంగన్వాడి టీచర్స్ స్థానిక మహిళలతో కలిసి అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలలో పాల్గొన్న కార్పొరేటర్ మాధవరం రోజా దేవి రంగారావు.కార్పొరేటర్ మాట్లాడుతూ కెసిఆర్, ప్రభుత్వంలో ఆశ వర్కర్లకు పోస్టింగ్ ఇస్తూ వారి వేతవాలని పెంచారని అలాగే అంగన్వాడి టీచర్స్,ఆయాల వేతనాలు పెంచారని తెలియజేస్తూ కాంగ్రెస్ రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఆశా వర్కర్లకు నిశ్చిత వేతనాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు అలాగే కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలను వట్టి మాటలతో మోసం చేయడం మానుకొని మహిళా అభివృద్ధికి పాటుపడాలని మరియు వారు మహిళలను కోటీశ్వరులు చేస్తామని,ప్రతి మహిళకు 2500, మహిళ విద్యార్థులకి స్కూటీలు ఇస్తామని ఇచ్చిన హామీలను ఈ మహిళా దినోత్సవ సందర్భంగా నెరవేర్చాలని డిమాండ్ చేస్తున్నామని అన్నారు.

## కూకట్పల్లి ఎమ్మెల్యే కృష్ణారావు నివాసం వద్ద ఘనంగా మహిళా దినోత్సవం వేడుకలు...

**రేవంత్ రెడ్డి సర్కార్ అబద్ధపు హామీలు ఇచ్చారని**

**ఆగ్రహం వ్యక్తం చేసిన ఎమ్మెల్యే**

**మహిళలకు స్కూటీలను తులం బంగారం..**

**రెండువేల ఐదువందల రూపాయల పెన్షన్లు.. ఇవ్వాలి.. కృష్ణా రావు**



టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

కూకట్ పల్లి నియోజకవర్గంలో ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు క్యాంపు కార్యాలయంలో మహిళా దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు.నియోజకవర్గంలోని మహిళా కార్పొరేటర్లు, మహిళా నాయకులు తో కలిసి కేక్ కట్ చేసి శాలువాతో సన్మానం చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో మహిళలకు ప్రభుత్వం సముచిత స్థానం కల్పించాలని అదేవిధంగా మహిళలకు రావలసిన హక్కులను కాపాడాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం గత ఎన్నికల హామీలలో మహిళలకు స్కూటీలను తులం బంగారంతో పాటుగా రెండువేల ఐదువందల రూపాయల పెన్షన్లు ఇస్తామని అబద్ధపు హామీలు ఇచ్చారని ఎమ్మెల్యే ఆగ్రహం వ్యక్తం చేశారు.. ఇప్పటికైనా రేవంత్ రెడ్డి సర్కార్ మహిళలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని వారి హక్కులను కాపాడాలని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు... నేడు అన్ని రంగాల్లో కూడా మహిళలు రాణిస్తూ ముందుకు వెళుతున్నారని... ఈ సందర్భంగా వారు అనుకున్న లక్ష్యాన్ని చేరాలని కోరారు...

## బాలనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో నవవధువు ఆత్మహత్య..

**పెళ్లయిన నెల రోజులకే ఇంట్లో ఉరివేసుకొని చనిపోయిన విజయ గౌరీ..**

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి



బాల నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో దారుణం జరిగింది..పెళ్లయిన నెల రోజులకే ఇంట్లో ఉరివేసుకొని చనిపోయిన నవ వధువు,గంట విజయ గౌరీ(20),బీటెక్ మూడవ సంవత్సరం చదువుతున్న యువతి.గత నెల ఫిబ్రవరి 6న ఈశ్వర రావు తో వివాహం జరిగింది.మృతురాలు స్వస్థలం విజయనగరం జిల్లా,నిన్న బాల్ రెడ్డి నగర్ లో జరిగిన ఘటన,ఇష్టం లేని పెళ్లి చేయడం తోనే ఆత్మహత్యకు పాల్పడినట్టు అనుమానం..పోలీస్ లు కేసు నమోదు దర్యాప్తు చేటున్నారు...

## కూకట్ పల్లి డిపోలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

**ముఖ్య అతిథిలు గా డిప్యూటీ ఆరెం. కవితా రూపాల,డియం.హరి..**



టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

కూకట్ పల్లి డిపోలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు నిర్వహించారు. మహిళా సన్మానించి చిన్న చిరుకా నుకలను అందజేసి,ప్రయాణికుల మాటలలో ఆర్టీసీ గురించి అడిగి తెలుసు కున్నారు.ప్రయాణికులు అపర్ణ,లావణ్య, సుజాత, రూపా ప్రియ.మహిళా ఉద్యోగులకు బహుమతులను అంద జేసినారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలు గా డిప్యూటీ ఆరెం. కవితా రూపాల, డియం.హరి, ట్రాఫిక్ అసిస్టెంట్ మేనేజర్ శ్రీలత, అసిస్టెంట్ మెకానికల్ ఇంజనీర్ రాజేశ్వరి, వెల్ఫర్ కమిటీ సభ్యులు శ్రీనివాస్ లక్ష్మి కూకట్ పల్లి డిపో మహిళా ఉద్యోగులు, తదితరులు పాల్గొన్నారు...

**PRINTED, PUBLISHED & OWNED BY** MANKALA DASU, H.NO, 3-8-289, Road No. 2 SURYODAYA COLONY , LB NAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor MANKALA DASU, RNI NO. **APTEL/2007/22828** CELL: 9705506999

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
ఆదివారం,
09-03-2025



# ఘనంగా జాజిరెడ్డిగూడెం పాఠశాల 91వ వార్షికోత్సవం

- వేడుకకు హాజరైన ఎంఈఓ, ఎస్ఐ, అధికారులు
- సాంస్కృతిక పదర్శనలు ఇచ్చిన విద్యార్థులందరికీ నర్సింగ లింగమ్మ జ్ఞాపకార్థం వారి కుమారులు షీల్డ్‌లు, బహుమతులు అందజేత



టైమ్స్ ఆఫ్ వార్త - జాజిరెడ్డిగూడెం

జాజిరెడ్డిగూడెం మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాల 91వ వార్షికోత్సవాన్ని కనుల పండువగా నిర్వహించారు. ఈ వేడుకలను ఎంఈఓ బి. బాలునాయక్, ఎస్ఐ సీహెచ్. బాలకృష్ణ, మండల నోడల్ అధికారి కుంభం ప్రభాకర్, ఆదర్శ పాఠశాల చైర్మెన్ కుంభం వెంకటరమణ, హెచ్ఎం ఇందిర ప్రారంభించారు. అనంతరం చిన్నారుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. నర్సింగ లింగమ్మ జ్ఞాపకార్థం వారి కుమారులు నర్సింగ నరేష్, నర్సింగ హరీష్‌లు సాంస్కృతిక పదర్శనలు ఇచ్చిన విద్యార్థులందరికీ షీల్డ్ లు, బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సీహెచ్. వెంకటేశ్వర్లు, సీహెచ్. నాగరాజు, బి. యాదగిరి, జి. మంజుల, ఆర్.నాగరాజు, బి. రమేష్, ఎస్.సుధాకర్, సుతారపు వెంకట నారాయణ, దబ్బేటి యాదగిరి, పగిళ్ల సైదులు, వెంకటేశ్వర్లు, సుగుణ, నాగరాజు, సైదులు, రమేష్, కొమిరెల్లి, పీడీఎస్‌యు రాష్ట్ర ఉపాధ్యక్షుడు పోలెబోయిన కిరణ్, నర్సింగ వెంకటేశ్వర్లు, బింగి కృష్ణ మూర్తి, యాదగిరి, గణేష్, నరేష్, శేఖర్, గ్రామస్తులు, యువకులు పాల్గొన్నారు.

# ఎల్ఆర్ఎస్ దరఖాస్తుదారులు 25% రాయితీని వినియోగించుకోవాలి

### జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి టైమ్స్ ఆఫ్ వార్త



ప్రభుత్వ లక్ష్యం మేరకు ఎల్ఆర్ఎస్‌పై మున్సిపల్ కమి షనర్లు, ఇతర అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ సూచించారు. శనివారం సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలో ఎల్ ఆర్ఎస్‌పై స్థానిక సంస్థలు, రెవెన్యూ అదనపు కలెక్టర్లు లెనిన్ వత్సల్ టొప్పో, కె.వీరబ్రహ్మాచారీ, సంబంధిత శాఖల అధికారులు, ల్యాండ్ డెవలపర్లు, ప్లానర్స్ తో ప్రత్యేక సమావేశాన్ని నిర్వ హించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆయా మండలాలు, మున్సిపాలిటీల వారీగా ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల వివరాలను అడిగి తెలుసు కున్నారు. ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల క్రమబద్ధీకరణ పూర్తి చేయాలని సూచించారు. ఎల్ఆర్ఎస్ దరఖాస్తులు చేసుకుంటే 25 శాతం తగ్గింపు వర్తిస్తుందని, ప్రజలు సద్వినియోగం చేసుకునేలా అధికారులు ప్రోత్సహించాలన్నారు. ఈనెల 31వ తేదీ వరకు ఎక్కువ మొత్తంలో దరఖాస్తులు చేపట్టాలన్నారు. ప్రతి మున్సిపల్ కమిషనర్ కార్యాలయంలో ఎల్ఆర్ఎస్ కోసం ప్రత్యేక హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయనైనదని, అదేవిధంగా జిల్లాకు సంబంధించిన హెల్ప్ డెస్క్ సాయిరాం జిల్లా టౌన్ ప్లానింగ్ అధికారి సెల్ నెంబర్ 9652123655లో, మహబూబాబాద్ మున్సిపల్ కార్యాలయం హెల్ప్ డెస్క్ నెంబర్ 9849302943 లో తొర్రూరు, డోర్నకల్ హెల్ప్ డెస్క్ నెంబర్ 7032796623 మరిపెడకు సంబంధించి 9000941275 నెంబర్లలో సంప్రదించి ఏవైనా సందేహాలు ఉంటే నివృత్తి చేసుకోవాలని అన్నారు. అదేవిధంగా ప్రతి మండల పరిషత్ కార్యాలయంలో హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయనైనదని ఎంపీడీవో ఎంపీఓ లను సందేహాలు సమాచారం కొరకు సంప్రదించగలరని ఈ సందర్భంగా తెలిపారు. మీడియా ద్వారా 2025, మార్చి 31లోపు రెగ్యులరైజే షన్ చార్జీలు చెల్లించిన అభ్యర్థు లకు 25శాతం రాయితీ లభిస్తుందని ప్రచారం కల్పించాలన్నారు. మునిసిపల్ కమీషనర్లు, ఎల్‌టీపీ(లైసెన్సింగ్ సర్వేయర్లు, ప్లానర్లు)లకు ఎల్ఆర్ఎస్ ప్రక్రియపై అవగాహన సమావేశాలు ప్రతి మునిసిపల్, మండల, నిర్వహించాలని ఫ్లెక్సీలు, సోషల్ మీడియాలో ప్రజలకు ఈ సమాచారాన్ని త్వరగా చేరవేసేలా చర్యలు తీసుకోవాలని ప్రతి ఒక్కరూ దీనిపై అవగాహన కల్పించాలని అన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ ల్యాండ్ డెవలపర్లు, ప్లానర్స్ తో మాట్లాడి వారి సందేహాలను సంబంధిత అధికారులతో నివృత్తి కలిగించారు. ఈ కార్యక్రమంలో సబ్ రిజిస్టర్, జిల్లా టౌన్ ప్లానింగ్ అధికారి సాయిరాం జిల్లా పంచాయతీ అధికారి హరిప్రసాద్ మహబూబాబాద్ తొర్రూరు మరిపెడ డోర్నకల్ మున్సిపల్ కమిషనర్లు, ల్యాండ్ డెవలపర్స్ ప్లానర్స్ లైసెన్స్ టెక్నికల్ పర్సన్స్ తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ, బీఆర్ఎస్ రెండు ఒక్కటే
# రాష్ట్ర అభివృద్ధికి అడ్డుకోవడానికి కుట్ర పన్నుతున్నాయి

**" కేసీఆర్ బిజేపి లో కలిసిపోవడం ఖాయం, అధికారం అనేది నీకు కల్ల..**

**" కేంద్ర ప్రభుత్వ పథకాలను అడ్డుకున్నకిషన్ రెడ్డి, అఖిలపక్ష సమావేశానికి డుమ్మా కొట్టాడు. - టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం."**

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి



గాంధీ భవన్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ప్రజా ప్రభుత్వం పై బిజెపి బీఆర్ఎస్ కేసీఆర్, హరీష్ రావు మాట్లాడ్తున్న వ్యాఖ్యలపై ధ్వజమెత్తిన టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం. ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ కాంగ్రెస్ ఇచ్చిన ఇచ్చిన ప్రతి హామీని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తప్పకుండా అమలు చేస్తున్నారు. ఒక్క సంవత్సరంలోనే 56 వేలకు పైగా ఉద్యోగాలు భర్తీ చేసిన ఘనత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారిది. రానున్న మరో ఐదేళ్లలో 5 లక్షల ఉద్యోగాలు భర్తీ చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం. బీసీలకు 42 శాతం చట్టబద్ధత కల్పించేందుకు కాంగ్రెస్ పార్టీ కృషి కృషిచేస్తుంది. ప్రజలను గౌరవించే పార్టీ కాంగ్రెస్ మాత్రమే. బీఆర్ఎస్ బిజెపికి లొంగిపోయింది. భవిష్యత్తు లో కూడా తెలంగాణలో కాంగ్రెస్ దే రాజకీయం. పార్టీ క్యాడర్లో ఆత్మస్థైర్యం నింపడానికి వీక్ స్టేట్మెంట్లు చేస్తుండు కేసీఆర్. ప్రతిపక్ష నాయకుడిగా మీ పాత్ర లేదు. కాంగ్రెస్ పార్టీ చట్టాలను, న్యాయాలను గౌరవిస్తుంది. రేవంత్ రెడ్డిని ఎదుర్కోవడానికి బీఆర్ఎస్ మల్లగుల్లాలు పడుతుందన్నారు. పార్టీ క్యాడర్లో ఆత్మస్థైర్యం నింపడానికి వీక్ స్టేట్మెంట్లు చేస్తుండు కేసీఆర్. ప్రతిపక్ష నాయకుడిగా మీ పాత్ర లేదు. కాంగ్రెస్ పార్టీ చట్టాలను, న్యాయాలను గౌరవిస్తుందన్నారు. బీఆర్ఎస్ ను తెలంగాణ ప్రజలు పట్టించుకోరు. నాలుగేళ్ల తర్వాత కూడా కేసీఆర్ బయటకి వచ్చే పరిస్థితి లేదు. కేసీఆర్ కుటుంబంలోని నలుగురు వాళ్ళ కోసం మాత్రమే పోరాడుతున్నారు. బీఆర్ఎస్ కు తెలంగాణ లో భవిష్యత్తు ఉంటదనుకోవడం భ్రమ. బిజెపి బీఆర్ఎస్ వేరు అంటే ఎవరు నమ్మరు.. బీజేపీ, బీఆర్ఎస్ రెండు ఒక్కటే..వేరువేరుగా చూడటం లేదు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో విజయం తర్వాత బీజేపీ నేతల మాటలు హాస్యాస్పదం. బీజేపీ ఓట్ల కోసం.. ఎన్నికల కోసం పోరాడుతోంది. ప్రజల కోసం బీజేపీ ఎప్పుడు పోరాటం చేయదన్నారు. ఉప ఎన్నికలు వస్తే సత్తా చాటుతాం అనే బీఆర్ఎస్.. మూడు ఎమ్మెల్సీ స్థానాల్లో ఒక్క చోట కూడా ఎందుకు పోటీ చేయలేదు..అంటే బీజేపీ, బీఆర్ఎస్ రహస్య ఒప్పందం సూచికగా దీన్ని చూడాలన్నారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ పై పోరాటం చేసి.. బీజేపీ కి ఓట్లు వేయించింది. కేసీఆర్ బిజేపి లో వాలిపోవడం ఖాయం మళ్ళీ గెలిచేదే లేదు..రేవంత్ రెడ్డిని ఎదుర్కోవడం కేసీఆర్ వల్ల కాదన్నారు. బీజేపీ తో రాజకీయ ఒప్పందమే మిమ్ముల్ని ముంచింది భవిష్యత్తులో ముంచబోతుంది అన్నారు. మీ వల్ల రాష్ట్రానికి రూపాయి ఉపయోగం లేదు. కిషన్ రెడ్డి, బండి సంజయ్ ఇద్దరు పనికిరాని మంత్రులు. దిగజారుడు రాజకీయాలు చేస్తున్న మిమ్ముల్ని ఎవ్వరూ నమ్మరు. కేసీఆర్ ను మైమరిపించేలా కిషన్ రెడ్డి మాట్లాడుతున్నాడు. బండి సంజయ్ కేంద్ర మంత్రి నా లేక మూర[illegible]పు మనిషా అర్థం కావట్లేదని, ముస్లిం ల మీద విషం చిమ్మితే హిందుత్వం బలపడుతదని బండి సంజయ్ అనుకుంటుండు. తెలంగాణ ప్రజల్ని వంచించిన మిమ్ముల్ని అక్కున చేర్చుకుంటారనేది కల్ల. భవిష్యత్ లో కాంగ్రెస్ సిద్ధాంతపరమైన పోటీ చేసి బీజేపీ నీ భూస్థాపితం చేయడం ఖాయమని అన్నారు. బీజేపీ అంటే భారతీయ జగడాల పార్టీగా మారింది. మూడోసారి అధికారంలోకి వచ్చిన బిజెపి తెలంగాణ కు ఇచ్చిందేంటీ? ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వం ఏం చేసిందో చర్చకు సిద్ధం.. ఈ విషయాలపై ఎక్కడికైనా బహిరంగ చర్చకీ సిద్ధం.. బిజెపి నాయకులు సిద్ధమా, కేంద్ర మంత్రులకు చేతనైతే రాష్ట్రానికి నిధులు తీసుకురండి. అంతే కానీ రాష్ట్ర అభివృద్ధికి కృషి చేస్తున్న ముఖ్యమంత్రి కి అడ్డుపడకండి...

# మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

### మహిళా అంతర్జాతీయ దినోత్సవ శుభాకాంక్షలు

### పిఏసిఎస్ చైర్మన్ నాగం జయసుధ సుధాకర్ రెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త సూర్యాపేట జిల్లా ప్రతినిధి (పోతరాజు వెంకన్న)




సూర్యాపేట జిల్లా నూతనకల్ మండలం పిఏసిఎస్ చైర్మన్ జయసుధ సుధాకర్ రెడ్డి విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ... కనులు తెరిచిన క్షణం నుండి బంధం కోసం, బాధ్యత కోసం, కుటుంబం కోసం, అందర్నీ కనుపాపలా తలచి, ఆత్మీయత పంచి, తన వారికోసం అహోర్నిశలు కష్టించి, వారిని సహించి, వారి భవిష్యత్తు గురించి తన ఇంటిని నందన మనం చేసే స్త్రీ మూర్తిలందరికి. మహిళా అంతర్జాతీయ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. మహిళలు అన్ని రంగాలలో ఎదిగి పురుషులతో సమానంగా ఉన్నత శిఖరాలను అందుకోవాలని ఈ సందర్భంగా తెలియజేశారు. మహిళ తల్లిలా లాలిస్తూ, చెల్లిగా తోడుంటూ, భార్యగా బాగోగులు చూసుకొంఉంటూ, దాసిలా పనిచేస్తుంది అని తెలియజేశారు. స్త్రీలు సాధికారత పొందాలంటే వారి ఆంక్షలు సమాజం ఆమోదం తెలపాల్సిందే అన్నారు. ఈ గవర్నమెంట్ స్త్రీలకు రాజ్యాధికార రిజర్వేషన్ కల్పించారు. వాటిని ప్రతి మహిళ చదివితేటలు చేసుకొని రాజ్యాధికార దిశగా ఎదగాలన్నారు.

# కోటీశ్వరులను చేస్తాం..

(మొదటి పేజీ తరువాయి)..



ఇప్పటి వరకు 1.30 కోట్ల యూనిఫాంలను మహిళా సంఘాలు అందించాయని తెలిపారు. గతంలో రూ.25గా ఉన్న కుట్టుకూలిని రూ.75కు పెంచిన విషయాన్ని గుర్తుచేశారు. బీఆర్ఎస్ హయాంలో ఈ పనిని కార్పొరేట్లకు, మంత్రుల అనుయాయులకు అప్పగించారని విమర్శించారు. మహిళలు సమావేశాలు నిర్వహించు కునేందుకు ఒక్కో జిల్లా కేంద్రంలో రూ.25 కోట్లతో ఇందిరా మహిళా శక్తి భవనాల నిర్మాణం చేపట్టినట్టు తెలిపారు. గతంలో సోలార్ విద్యుత్ అంటే అదానీ, అంబానీ లాంటి పారిశ్రామికవేత్తలే గుర్తుకువచ్చే వారనీ, ఇందిరమ్మ రాజ్యంలో వెయ్యి మెగావాట్ల సోలార్ విద్యుత్‌ను ఉత్పత్తి చేసేలా మహిళా సంఘాలతో ఎంఓయూ చేసినట్టు తెలిపారు. వారు ప్రభుత్వానికి విద్యుత్ సరఫరా చేస్తారన్నారు. రవాణాశాఖలో పెట్టుబడిదారులు బస్సులను అద్దెకిచ్చి యజమానులుగా లాభాలు పొందేవారనీ, తాము తీసుకున్న నిర్ణయంతో వెయ్యి ఆర్టీసీ బస్సులకు మహిళలే యజమానులు కాబోతున్నారని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో మహిళలకు సముచిత స్థానం కల్పించినట్టు తెలిపారు. మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ స్థానిక సంస్థల్లో మహిళలకు రిజర్వేషన్లు తీసుకొస్తే, వారు చట్టసభల్లో వెళ్లేందుకు సోనియాగాంధీ మార్గం సుగమం చేశారని తెలిపారు. ప్రతిభాపాటిల్, మీరాకుమార్ తదితర మహిళా నాయకత్వాన్ని కాంగ్రెస్ ప్రోత్సహించిందన్నారు. రాబోయే రోజుల్లో మహిళా నాయకులు ముందుకు రావాలనీ, వారిని ఎమ్మెల్యేలు, ఎంపీలుగా గెలిపించుకునే బాధ్యత తనదేనని సీఎం భరోసానిచ్చారు. మహిళా సంఘాల ఉత్పత్తుల కోసం హైదరాబాద్ మాదాపూర్‌లో ఏర్పాటు చేసిన బజార్‌ను ఉపయోగించుకోవాలని సూచించారు. అవసరమైతే ఆ వస్తువులకు పన్నుల్ని మినహాయిస్తామనీ, కార్పొరేట్ సంస్థలతో పోటీ పడాలని ప్రోత్సహించారు. రాష్ట్రంలోని మహిళా సంఘాల్లో 65 లక్షల మంది మహిళలు సభ్యులుగా ఉన్నారనీ, ఆ సంఖ్యను కోటి మందికి పెంచేందుకు సంఘాల్లో చేరేందుకు ఉన్న 18 ఏండ్ల వయస్సును 15 ఏండ్లకు తగ్గించామని వివరించారు. సంఘంలో సభ్యురాలిగా కొనసాగేందుకు ప్రస్తుతమున్న 60 ఏండ్ల పరిమితిని 65 ఏండ్లకు పెంచిన విషయాన్ని గుర్తుచేశారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేసేందుకు వీలుగా కోటి మందిని మహిళా సంఘాల్లో చేర్చాలని సూచించారు.

# రాజీ పరిష్కారం అప్పీలు లేని తీర్పు

### సమాజంలో శాంతి, మానవ సంబంధాలకు స్ఫూర్తిదాయకం

### వివాదాల పరిష్కారానికి లోకాదాలత్ ప్రజలకు ఉపయోగపడుతుంది

### తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవ అధికార సంస్థ మెంబర్ సెక్రటరీ ఎస్ పంచాక్షరి

టైమ్స్ ఆఫ్ వార్త - యాదాద్రి



న్యాయస్థానాలు నిర్వహించి లోకాదళత్లో రాజీ పరిష్కారం అప్పిలు లేని తీర్పు అని, ఇటువంటి పరిష్కారాలతో సమాజంలో శాంతి నెలకొనడమే గాక మానవ సంబంధాలు స్నేహపూర్వకంగా ఉండిపోతాయని తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవ అధికార సంస్థ మెంబర్ సెక్రటరీ ఎస్ పంచాక్షరి తెలిపారు. జాతీయ లోక్ అదాలత్ ను పురస్కరించుకొని భువనగిరి లోని జిల్లా కోర్టు ప్రాంగణములో జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ అధ్యక్షులు మరియు జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎ. జయరాజు శనివారం ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని ఆయన పర్యవేక్షించారు. ఈ సందర్భంగా మెంబెర్ సెక్రటరి మాట్లాడుతూ లోక్ అదాలత్ లో రాజీ పరిష్కారం అప్పీలు లేని తీర్పు అని వివరించారు. ఇటువంటి లోకాదళద్ కార్యక్రమాలు నిర్వహించడంతో కక్షి దారుల మధ్య శాంతి మరియు మానవ సంబంధాలు స్నేహ పూర్వకంగా కొనసాగడమే గాక వారి ప్రాంతాల అభివృద్ధికి తోడ్పడుతుందన్నారు. వాది ప్రతివాదులు సివిల్ కేసులలో రాజీ పడితే గతం లో వారు కోర్టు కు చెల్లించిన రుసుము కూడా వారు తిరిగి పొందవచ్చునని తెలిపారు. ఈ సందర్భంగా నిర్వహించు మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా ప్రధాన న్యాయమూర్తి మాట్లాడుతూ వివాదాల పరిష్కారానికి లోక్ అదాలత్ చట్టం ప్రజలకు మంచి ఉపయోగ పడుతుందని తెలిపినారు. నేడు అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళలకు శుభాకాంక్షలు చెప్పండి తెలిపారు. ఈ లోక్ అదాలత్ లో జిల్లా వ్యాప్తంగా 12 సివిల్ కేసులు, 2231 క్రిమినల్ కేసులు మరియు 27 ప్రిలిటిగెషన్ కేసులు మొత్తంగా 2270 కేసులు ఇ-చలాన 22591 కేసులు మొత్తంగా 24861 కేసులు పరిష్కరించబడ్డాయని వివరించారు. కార్యక్రమంలో జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి వి. మాధవిలత, ప్రధాన సీనియర్ సివిల్ జడ్జి ఉష్షశ్రీ, అదనపు సీనియర్ సివిల్ జడ్జి శ్యామసుందర్, అదనపు జూనియర్ సివిల్ జడ్జి కవిత, యాదాద్రి భువనగిరి జిల్లా అదనపు డి.సి.పి లక్ష్మి నారాయణ, భువనగిరి బార్ అసోసియేషన్ అధ్యక్షులు బి. హరినాధ్, ఎ.పి.పి. ఒ లు సౌజన్య, చంద్రశేఖర్ లు పాల్గొన్నారు.




**PRINTED, PUBLISHED & OWNED BY** MANKALA DASU, H.NO, 3-8-289, Road No. 2 SURYODAYA COLONY , LB NAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor MANKALA DASU, RNI NO. **APTEL/2007/22828** CELL: 9705506999